www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

గురువారం

# వెలుతురు

రంగారెడ్డి। 28, మార్చి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 308, పేజీలు: 12, వెల: రూ.5/-

## బీజేపీ- మేఘా కృష్ణారెడ్డిది
# వెయ్యి కోట్ల బంధం

- మేఘా వెయ్యికోట్లిచ్చింది.. అందుకే కాళేశ్వరంపై విచారణ లేదు
- నా భర్త ఫోన్లపైనా ట్యాపింగ్
- కవిత అక్రమ సారా వ్యాపారం చేశారు
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



వరంగల్,(వెలుతురు):
"కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో భాగస్తుడైన మేఘా కృష్ణారెడ్డికి బీజేపీతో వెయ్యికోట్ల రూపాయల

మిగతా..2లో

## రాష్ట్రంలో బీజేపీకే
# మెజార్టీ సీట్లు

- రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపీ సీట్లను సాధిస్తాం
- కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి27(వెలుతురు):
తెలంగాణలో ఈసారి బీజేపీ మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకోబోతున్నదని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ



సహా, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే బీజేపీ కార్యక్రమాల్లో పాల్గొన్నారని, వారి పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. ఇప్పటికే ఆయా స్థానాల్లో బలమైన అభ్యర్థులను ప్రకటించినట్లు పేర్కొన్న కిషన్ రెడ్డి.. డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలుస్తున్నామని, రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపీ సీట్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అంబర్ పేట్ అసెంబ్లీ సెగ్మెంట్ లోని గోల్నాక డివిజన్ శ్రీనివాస్ టవర్స్ కదిరి భాగ్, శంకర్ నగర్ బస్తీలో పర్యటించారు. అనంతరం సనత్‌నగర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రామ్ గోపాల్ పేట్, కాబ్రా కాంప్లెక్స్, పాన్ బజార్, రాణిగంజ్, ప్యాట్నీ, కలాసిగూడ, ఓల్డ్ బోయిగూడా, నాలా బజార్, మొండా మార్కెట్ బస్తీల్లో

మిగతా..2లో



## దమ్ముంటే మల్కాజిగిరిలో
# పోటీ చేయ్...
### రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సవాల్

హైదరాబాద్,మార్చి27 (వెలుతురు):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. కేసీఆర్ శకం ముగిసింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలవరు అని రేవంత్ రెడ్డి అన్నారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని నాకు రేవంత్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నువ్వు గొప్పోడివి కాదా.. ఒక్క సీటు కూడా గెలవరు అన్నావు కదా.. మల్కాజ్‌గిరి సీటులో పోటీ చేద్దాం. తేల్చుకుందాం రా అని అన్నాను. కానీ స్పందన లేదు. మళ్లీ నోరు ఎత్తలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. మల్కాజ్‌గిరిలో ఈ ఐదేండ్లలో రేవంత్ ఒక్క పని చేయలేదు. ఎవర్నీ పలుకరించినా పాపాన పోలేదు. కాబట్టి ఆవేశానికి పోతే ఓడిపోతానని రేవంత్ భయపడ్డాడు. అందుకే పలుకలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరిలో నిలబడేందుకు భయపడుతున్నాడు. ఏప్రిల్ 18న నామినేషన్లు.. సమయం చాలా ఉంది కాబట్టి రేవంత్‌కు ధైర్యం వచ్చి రాజీనామా చేసి వస్తే నేను వస్తా.. తప్పకుండా నిలబడుతాను. నాకు తెలుసు ఆయన రాడు.. పిరికోడు. నరుకుడు ఎక్కువ.. అసలు విషయానికి వస్తే పారిపోతాడు. చాలా పెద్ద మాటలు, డైలాగులు చెబుతాడు. కానీ ఆచరణలో మాత్రం చూపించడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరిలో జరిగే పోటీ.. కేవలం వ్యక్తుల మధ్య కాదు.. పోటీ మూడు పార్టీల మధ్య. కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో తుఫానులా మెజార్టీ ఇచ్చారు. మూడు లక్షల యాభై ఓట్ల మెజార్టీ వచ్చింది. కాబట్టి ఇప్పుడు ఇతర పార్టీలు మూడున్నర లక్షలు దాటి ముందుకు వచ్చి గెలవాలి. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి. కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలి. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి. కాబట్టి ప్రతి వాడ తిరిగి ప్రచారం చేయాలి. రాగిడి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బ్రహ్మాండంగా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు.





## తెలంగాణలో ఇద్దరు బీజేపీ ఎంపీ
# అభ్యర్థులు ఛేంజ్..?

**పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ 15 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.**

**ముఖ్యంగా హైదరాబాద్, నల్లగొండ స్థానాల అభ్యర్థులను మారుస్తారనే టాక్**

హైదరాబాద్ వెలుతురు బ్యూరో మార్చి 27:
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ 15 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవల మిగిలిన రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే, ఇందులో పలువురిని బయటి పార్టీల నుంచి చేర్చుకుని మరీ హైకమాండ్ టికెట్ ఇచ్చింది. వారి చేరికను స్థానికంగా పలువురు బహిరంగంగానే వ్యతిరేకించినా చేర్చుకున్నారు. అదీకాక వారికి టికెట్ కేటాయించడంపై కేడర్ గుర్రుగా ఉంది. ఈ అంశంపై పలువురు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. దాని ఆధారంగా చర్యలు తీసుకుంటే పలువురు అభ్యర్థులను మార్చే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్, నల్లగొండ స్థానాల అభ్యర్థులను మారుస్తారనే టాక్ వినబడుతోంది.



బీజేపీలో ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, అరూరి రమేశ్ చేరారు. అయితే ఇరువురు గతంలో బీజేపీ నేతలపై దాడులు చేయించడంతో ఆయా సెగ్మెంట్లలో స్థానికంగా ఉన్న కేడర్ ఆగ్రహంగా ఉంది. వారిని ఎందుకు పార్టీలోకి చేర్చుకున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అలాంటి వారితో ఎలా కలిసి పనిచేయాలని పార్టీని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ రెండు సెగ్మెంట్లలో నేతల మధ్య పొసగడం లేదనే చర్చ జరుగుతోంది. పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడంలేదని టాక్. కొత్త నేతల టీమ్.. పాత నేతలను పెద్దగా పట్టించుకోకుండా

మిగతా..2లో



# నా ఫోన్ ట్యాపింగ్ చేశారు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, హరీష్, వెంకట్రామిరెడ్డిపై చర్యలు తీసుకోండి
- కొనుగోలు చేసింది ఎవరు?
- జడ్జిలు, సినీ నటుల ఫోన్లూ ట్యాపింగ్‌కు గురయ్యాయి
- ఏపీలో ప్రతిపక్ష నేతల ఫోన్లపైనా ట్యాపింగ్ పెట్టారు
- దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన ఆరోపణలు
- డీజీపీకి ఫిర్యాదు
- చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళతానని హెచ్చరిక
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది రఘునందన్‌రావు

హైదరాబాద్, (వెలుతురు):
తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తిరిగింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది రఘునందన్‌రావు దీనిపై తాజాగా డీజీపీకి ఫిర్యాదు చేయడం ఆసక్తికలిగించింది. తన ఫోన్ ట్యాపింగ్ చేయించిన కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, నాటి తమ జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదుపై స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తన ఫోన్ కూడా ట్యాప్ చేశారని తన కుటుంబ సభ్యుల మొబైల్ కూడా ట్యాప్ చేశారని రఘునందన్ రావు వివరించారు.

ఆ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడంతో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని రఘునందన్ రావు తెలిపారు. తన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, దుబ్బాక ఎన్నికల ఇంచార్జీ హరీష్ రావు, కలెక్టర్ వెంకట

మిగతా..2లో



## మల్కాజిగిరిలో మరోసారి
# ఘన విజయం సాధించాలి

- బీఆర్ఎస్, బిజెపి అడ్రస్ గల్లంతవ్వాలి : సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బీఆర్ఎస్, టిడిపి, పి.ఆర్.పి పార్టీ, కమ్మ సంఘం నేతలు
- కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీపీలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు
- కండువా కప్పి స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి27(వెలుతురు):
మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో గతంలో తనను గెలిపించిన మెజార్టీ కంటే భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించి పార్టీ జెండా మరోమారు ఎగురవేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎల్బీనగర్, మేడ్చల్, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి నియోజకవర్గాలకు చెందిన బి ఆర్ ఎస్, టిడిపి, ప్రజారాజ్యం పార్టీతో పాటు భారీగా కమ్మ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వందల మంది నాయకులు కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ఓపికగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారితో రేవంత్ రెడ్డి ఇష్ట గోస్తిగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా దూసుకుపోతుందని చెప్పారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ లకు మల్కాజ్గిరిలో ఉనికి లేకుండా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ప్రజలను మభ్యపెట్టే చర్యలకు పాల్పడ్డ బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో గెలువ లేవని ఆయన అన్నారు.


ప్రజలు సైతం ఉనికి లేకుండా పోయే పార్టీలకు ఓట్లు వేసే బదులు గ్యారెంటీగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపంచాలని సూచించారు. ప్రజలతో మమేకమయ్యే

మిగతా..2లో

# లిక్కర్ కేసులో నిజాలు కేజ్రీవాల్ వెల్లడిస్తారు

- భార్య సునీతా కేజ్రీవాల్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి27(వెలుతురు):
ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజీవ్రాల్ తెలిపారు.లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజీవ్రాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజీవ్రాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజీవ్రాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు.మార్చి 28, గురువారం



కోర్టులో కేజీవ్రాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజీవ్రాల్ నిజాలను చెబుతారని తెలిపారు.

మిగతా..2లో

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

- హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్
- తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి

హైదరాబాద్,మార్చి27(వెలుతురు):
తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు.
జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న



ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం

మిగతా..2లో

# తెలంగాణలో మండుటెండలు

- భగభగమంటున్న సూరీడు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 27 (వెలుతురు):
తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.




రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో

మిగతా..2లో




## ఫోన్ ట్యాపింగ్
# దర్యాప్తు ముమ్మరం

- 15మంది అధికారుల చేతుల్లో ఎస్ఐబి

హైదరాబాద్,మార్చి27(వెలుతురు):
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు

మిగతా..2లో




## డెబిట్ కార్డులపై
# ఎస్‌బిఐ వాయింపు

- నిర్వహణ ఛార్జీలు భారీగా పెంపు

ముంబయి,మార్చి27(వెలుతురు):
దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బీఐ తమ డెబిట్‌కార్డు నిర్వహణ ఛార్జీలను సవరించింది. గరిష్ఠంగా రూ.75 వరకు పెంచింది.

మిగతా..2లో

GeneralNEWS

## తెలంగాణలో ఇద్దరు బీజేపీ ఎంపీ
# అభ్యర్థులు ఛేంజ్..

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించడం కూడా పలువురు శ్రేణులకు ఏమాత్రం నచ్చడంలేదు. ఈ నేపథ్యంలోనే వారు కిషన్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

ఇకపోతే, హైదరాబాద్ స్థానంపైనా కేడర్ నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. టికెట్‌ను పార్టీలో చేరకముందే మాధవీలతకు కేటాయించడంపై స్థానిక నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మాధవీలత ఒంటెత్తు పోకడలు పోతున్నారని, పాత నేతలను కలుపుకుని వెళ్లడంలేదనే విమర్శలు వస్తున్నాయి. కేడర్ లేకుండా ఆమె ఎన్నికల్లో ఎలా గెలుస్తుందనే చర్చ శ్రేణుల్లో జరుగుతోంది. హైదరాబాద్ లాంటి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బూత్ స్థాయి బలోపేతం మరీ ముఖ్యమని, అభ్యర్థి అలా ఉంటే.. పార్టీ బూత్ స్థాయిలో ఎలా బలోపేతమవుతుందని ప్రశ్నిస్తున్నారు. మీడియాలో కనిపించి రెండు మూడు నీతులు, శ్లోకాలు చెబితే గెలుస్తారా.. అని పార్టీని ప్రశ్నిస్తున్నారు.

ఇదిలా ఉండగా నల్లగొండ అభ్యర్థిగా పార్టీ ప్రకటించిన శానంపూడి సైదిరెడ్డి స్థానంలో బీఆర్ఎస్ నేత తేరా చిన్నపరెడ్డిని పార్టీలోకి చేర్చుకుని టికెట్ ఇస్తారనే ప్రచారం పార్టీలో జరుగుతోంది. అలాగే హైదరాబాద్ స్థానంలోనూ మరో నేతకు ఇస్తారని చర్చించుకుంటున్నారు. కేడర్ సహకరించకపోవడం వల్లే.. పార్టీ సైతం ఈ నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశమై రాష్ట్ర నేతలను అడగ్గా.. అభ్యర్థుల మార్పు ఉండబోదనే సమాధానం ఇచ్చారు. అధిష్టానం ఒకసారి ఫైనల్ చేసిందంటే.. అదే ఫైనల్ అని సమాధానమిచ్చారు.

అయినా ఈ తరహా పుకార్లు ఆగడంలేదు. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను ఫైనల్ చేసి పదే పదే మార్చారని, ఈసారి కూడా అలాగే జరుగుతుందని శ్రేణులు గుర్తుచేసుకోవడం గమనార్హం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ తరహా ప్రచారంతో పార్టీపై ప్రభావం పడే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అభ్యర్థుల మార్పు అంశంలో రాష్ట్ర నాయకత్వం చెప్పిందే జరుగుతుందా లేక మారుస్తారనే ప్రచారమే నిజమవుతుందా అనేది చూడాలి.

# నా ఫోన్ ట్యాపింగ్ చేశారు

మొదటిపేజీ తరువాయి..

రామిరెడ్డిని ముద్దాయిలుగా చేర్చాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్ డివైస్ కొనుగోలు చేసింది ఎవరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డీజీపీని రఘునందన్ రావు కోరారు. లేదంటే కోర్టును ఆశ్రయిస్తా నని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ మోహన్ రెడ్డి, కర్ణాటకలో కుమార స్వామికి లబ్ది చేకూరేలా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను తెలంగాణ రాష్ట్రంలో ట్యాపింగ్ జరిగిందని పేర్కొన్నారు. సబితా ఇంద్రారెడ్డిపై పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ నంబర్ కూడా ట్యాప్ చేశారని రఘునందన్ రావు ఆరోపించారు. హైకోర్టు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు.

ట్యాపింగ్ గురించి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు చెప్పాలని రఘునందన్ కోరారు. సినీ పరిశ్రమలో ఉన్న ప్రముఖులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఫోన్లను వదల్లేదన్నారు. వారిలో కొందరికి ఫోన్ చేసి బెదిరించి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. మాజీమంత్రి హరీశ్ రావు బినామీ చానెల్ ఓనర్ ఫోన్ కూడా ట్యాప్ చేశారని రఘునందన్ వివరించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై చర్యలు తీసుకోవా లని తెలంగాణ ప్రభుత్వాన్ని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. దీనితో బీఆర్ఎస్ నాయ కులపై ఫోన్ల ట్యాపింగ్ కేసు ఉచ్చు బలంగా బిగిసుకునే ప్రమాదం కనిపిస్తోంది.

## మల్కాజిగిరిలో మరోసారి
# ఘన విజయం సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని చెప్పారు.

ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు పరుస్తామని రానున్న రోజుల్లో తమకు అడ్రస్ లేకుండా పోతుందనే భయంతో కాంగ్రెస్ పార్టీ పై బిజెపి నేతలు, బి ఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తున్నామని ఈ దాటికి తట్టుకోలేక 100 రోజుల్లోనే అధికారం కోల్పోయి బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయే పరిస్థితిలో ఉందని వ్యాఖ్యానించారు. పార్టీలో చేరిన వారిలో 2009 ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుండి టిడిపి తరఫున పోటీ చేసిన కృష్ణ ప్రసాద్ తెలంగాణ కమ్మ సంఘం నాయకులు బీ. రవిశంకర్, అరికెపూడి ప్రసాద్ (మేడ్చల్) బోడు వెంకటేష్ యాదవ్ (కుత్బుల్లాపూర్), మాజీ కార్పొరేటర్లు శాలిని, పావని రెడ్డి, రమణారెడ్డి, మాజీ ఎంపీపీ సి .దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీజేపీ- మేఘా కృష్ణారెడ్డిది వెయ్యి కోట్ల బంధం

(మొదటిపేజీ తరువాయి..)

బంధం. ఆ కంపెనీ బీజేపీకి వెయ్యికోట్ల ఎన్నికల చందా ఇచ్చింది. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై బీజేపీ నోరెత్తడం లేద"ని మంతి కొండా సురేఖ ఆరోపించారు.

మంత్రి కొండా సురేఖ బీజేపీ–బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నా భర్త కొండా మురళి ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ఎవరి ఆదేశాలతో అలా చేశారో మాకు తెలుసు. కానీ దానిని విచారణలోనే తేలుస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టే ప్రసక్తిలేదు. దానితో బీఆర్ఎస్ పతనం మొదలయింది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కవిత సారా వ్యాపారం చేశారు. దానితో కేసీఆర్ కుటుంబం వందల కోట్లకు పడగలెత్తింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ కోరుతున్న బీజేపీ డిమాండ్ పెద్ద డ్రామా. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టరు మేఘా కృష్ణారెడ్డి కంపెనీ బీజేపీకి వెయ్యి కోట్లు ఎన్నికల చందాగా సమర్పించుకుంది. అందుకే బీజేపీ వాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గానీ, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి గానీ మాట్లాడదు. విలువలు,ఆదర్శాలు వల్లె వేసే బీజేపీ.. ఇలా కంపెనీలపై అవినీతిని చూసీచూడనట్లు పోయి నందుకు వారి నుంచి ఎన్నికల నిధులు తీసుకుంది. సీబీఐ–ఈడీ దాడులు చేసిన కంపెనీల వివరాలు చూస్తే బీజేపీకి ఆ కంపెనీలు ఎప్పుడు ఎన్నికల నిధులిచ్చాయన్నది సులభంగా తెలిసిపోతుంది. ఆ విషయం కాళేశ్వరం ప్రాజెక్టు–మెగా కంపెనీతో తేలి పోయింది. ఫోన్ల ట్యాపింగ్ కేసును తేలిగ్గా తీసుకోం. ఏ స్థాయి నిందితులున్నా కఠినంగా శిక్షిస్తాం" అన్నారు.

# రాష్ట్రంలో బీజేపీకే మెజార్టీ సీట్లు

మొదటిపేజీ తరువాయి..

పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభమైందని కిషన్ రెడ్డి తెలిపారు. "తెలంగాణలో నిర్వహించిన ఐదు బీజేపీ కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే అభ్యర్థుల పేర్లు ప్రకటించాం. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాం. ప్రధానంగా భారీ బహిరంగ సభల కంటే.. డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడాలని నిర్ణయించాం. రాష్ట్ర స్థాయి నాయకుడు గానీ, జిల్లా స్థాయి నాయకుడు గానీ ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ వెళ్లే కార్యక్రమంలో విధిగా భాగస్వామ్యులయ్యేలా ప్రణాళిక రూపొందించాం. దేశవ్యాప్తంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణలో కూడా.. డబుల్ డిజిట్ పార్లమెంట్ సభ్యులు గెలిచే అవకాశం ఉన్నది. అన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు బీజేపీకి సానుకూలంగా స్పందిస్తున్నారు"అని కిషన్ రెడ్డి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలు.. ఈసారి మాత్రం బీజేపీకే ఓటేస్తామని చెబుతున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

"ఈసారి దేశం కోసం ఓటేస్తాం.., అభివృద్ధికే ఓటేస్తాం, మా పిల్లల భవిష్యత్ కే ఓటేస్తాం.. అని తెలంగాణల ప్రజలు అంటున్నారు. ప్రజలు మరోసారి మోడీని ప్రధాన మంత్రిగా చూడాలనుకుంటున్నారు. ఆయనను ఆశీర్వదిస్తున్నారు. అందుకే తప్పకుండా బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లు సాధిస్తుంది. ఈసారి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఆవశ్యకత లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే. ఇందులో ఏ పార్టీకి ఓటు వేసినా వృథానే అవుతుంది"అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# గన్‌తో బెదిరించి అత్యాచారం చేసేవారు

### ఇజ్రాయిల్ బందీలపై హమాస్ అకృత్యాలు
### బందీగా చిక్కిన 40 ఏళ్ల యువతి వెల్లడి
### ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న అఘాయిత్యాలు

**హమాస్,మార్చి27(వెలుతురు):** హమాస్ ఉగ్రవాదులు అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై దాడికి తెగ బడ్డారు. 1200 మందిని చంపడంతో పాటు పలువురు ఇజ్రాయిలీలను బందీలుగా గాజాలోకి తీసుకెళ్లారు. అయితే, వీరు ఇజ్రాయిలీలపై బలవంతంగా జరిపిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కిబ్బట్జ్ క్ఫర్ అజా నుంచి బందీగా చిక్కిన అమిత్ సౌసానా అనే 40 ఏళ్ల యువతి తాను ఎదుర్కొన్న లైంగిక వేధింపులను వెల్లడించింది. బందీల మార్పిడిలో వారి నుంచి విముక్తి పొందిని వృత్తిరీత్యా నాయవాది అయిన సౌసానా హమాస్ మిలిటెంట్లు ఎలా ప్రవర్తించేవారో వెల్లడించింది. దాడి సమయంలో తప్పించుకునేందుకు ప్రయత్నించిన సమయంలో హమాస్ మిలిటెంట్లు సౌసాను తీవ్రంగా కొట్టిన వీడియో వైరల్ అయింది. లైంగిక వేధింపులపై బహిరంగంగా మాట్లాడిన తొలి ఇజ్రాయిలీ బందీ అని న్యూయార్క్ టైమ్స్ నివేదిక పేర్కొంది. తనను బందీగా తీసుకున్న కొద్దిసేపటికే తమపై వేధింపులు ప్రారంభమైనట్లు అమిత్ సౌసానా



వెల్లడించారు. 55 రోజుల పాటు హమాస్ చెరలో ఉన్న ఈమె, బందీల విడుదలలో బయటపడింది. మహ్మద్ అనే వ్యక్తి తనపై తరుచుగా లైంగిక వేధింపులకు పాల్పడే వాడని చెప్పింది. తన డ్రెస్ ఎత్తి, గట్టిగా హత్తుకునే వాడని, తన ఇంటిలో బంధించి తనను వేధించడం ప్రారంభించాడని ఆమె చెప్పింది.స్నానం చేయడానికి కట్లు విడిచిన తర్వాత తనపై దాడికి పాల్పడ్డాడని, తన ముఖానికి తుపాకీ గురిపెట్టి, బెడ్రూంలోకి ఈడ్చుకెళ్లి లైంగిక దాడి చేసినట్లు ఆమె తన వేధింపులను వెల్లడించింది. అతను లైంగిక వేధింపులకు పాల్పడుతూనే ఉండేవాడని, తనకు మసాజ్ చేయవచ్చా అని అడుగుతుండే వాడని, పీరియడ్స్ ఎప్పుడు వస్తాయని రోజూ అడుగుతుండే వాడని ఆమె వెల్లడించింది. అయితే, తన చర్యలపై పశ్చాత్తాపం వ్యక్తి చేస్తూ.. ఈ విషయాన్ని ఇజ్రాయిల్‌కి తెలియజేయవద్దని చివరకు వేడుకున్నాడని సౌసానా చెప్పారు. తనను వేరే ప్రాంతానికి మార్చిన తర్వాత కూడా తనపై వేధింపులు ఆగలేదని తరుచూ కొట్టేవారని చెప్పింది. 240 మంది బందీల్లో ఇప్పటికీ 130 మంది బందీలు ఇంకా హమాస్ కస్టడీలోనే ఉన్నారు. కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం చర్చలు జరుగుతున్నాయి. అక్టోబర్ 7న జరిగిన దాడితో ఇజ్రాయిల్–హమాస్ మధ్య గాజా యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో ఇప్పటికే 32,000 మంది పాలస్తీనియన్లు మరణించారు.

# రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద కన్నుమూత

### సంతాపం తెలిపిన ప్రధాని, ప్రముఖులు

**కోల్‌కతా,మార్చి27(వెలుతురు):** రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణా నంద మహరాజ్ సాయంత్రం కోల్ కతాలో మరణించారు. ప్రస్తుతం ఆయన వయసు 95. వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న ఆయన.. కన్నుమూసినట్లు రామకృష్ణ మిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణ కోల్ కతా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ స్మరణానంద కన్నుమూశారు. మంగళవారం బేలూరులో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. స్వామి స్మరణానంద మహరాజ్ 2017లో 16వ రామకృష్ణ మిషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. స్మరణానంద మహరాజ్ మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ %శ% వేదికగా తన సంతాపాన్ని తెలియజేశారు. "రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానంద జీ మహరాజ్ తన జీవితాన్ని ఆధ్యాత్మికత, సేవకు అంకితం చేశారు. అతను లెక్కలేనన్ని హృదయాలు, మనస్సులపై చెరగని ముద్ర వేశారు. అతని కరుణ,



జ్ఞానం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. కొన్నేళ్లుగా ఆయనతో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది. నేను 2020లో బేలూర్ మఠాన్ని సందర్శించినప్పుడు నేను అతనితో సంభాషించాను. కొన్ని వారాల క్రితం కోల్‌కతాలో.. నేను కూడా ఆసుపత్రికి వెళ్లి అతని ఆరోగ్యం గురించి ఆరా తీశాను. బేలూరు మఠంలోని అసంఖ్యాక భక్తులతో నా ఆలోచనలు ఉన్నాయి. ఓం శాంతి" అని మోదీ ట్వీట్ లో పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఆయనకు సంతాపం తెలిపారు. "రామకృష్ణ మఠం, మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానందజీ మహారాజ్ మరణించారనే వార్తతో చాలా బాధపడ్డాను. ఈ గొప్ప సన్యాసి తన జీవితకాలంలో రామకృష్ణుల ప్రపంచ క్రమానికి ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అందించాడు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది భక్తులకు ఓదార్పునిచ్చాడు. ఆయన తోటి సన్యాసులు, అనుచరులు, భక్తులందరికీ నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను." అని రాశారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా శ్రీమత్ స్వామి స్మరణానంద జీ మహారాజ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో ఎపి ఆఫీసలుకు ముగిసిన గడువు

### పదేళ్లు పూర్తవుతున్నందున కొనసాగింపు కదురకపోవచ్చు
### కొనసాగుతున్న ఏపీ ఆఫీసులు ఖాళీ చేయాల్సిందే

**హైదరాబాద్,మార్చి27(వెలుతురు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై జూన్ 2వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే పరిమితమవుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఇక్కడ కొనసాగుతున్న ఆఫీసులు, గెస్ట్ హౌస్ లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. లేదంటే కిరాయిలు కట్టాల్సిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అయితే ఖాళీ చేయడమా.. లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్లు సమాచారం. అయితే అ÷–దదె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తుందని తెలుస్తోంది. 2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు ప్రక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియో గించుకుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరించింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా.. లేక అద్దె చెల్లిస్తుందా.. అనేది ఆసక్తికరంగా మారింది.

## తెలంగాణలో
# మండుటెండలు

మొదటిపేజీ తరువాయి..

ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు.

వడదెబ్బకు గురి కాకుండా నీళ్లు ఎక్కువగా తాగాలని.. పండ్ల రసాలతో పాటు కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. మసాలా ఫుడ్స్‌కు దూరంగా ఉండి తేలికైన ఆహారం తీసుకోవాలని అంటున్నారు.

## ఫోన్ ట్యాపింగ్
# దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్ఐబీ నడిచింది. ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్ఐబీ నడిచింది. అదనపు ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్‌రావు లాగర్ రూమ్ నడిపారు.

ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

## డెబిట్ కార్డులపై
# ఎస్‌బిఐ వాయింపు

మొదటిపేజీ తరువాయి..

కొత్త ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎస్‌బీఐ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం ప్రస్తుతం క్లాసిక్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై బ్యాంకు రూ.125 వసూలు చేస్తోంది. ఏప్రిల్ నుంచి దీన్ని రూ.200 చేసింది. యువ, గోల్డ్, కాంబో కార్డులపై ఇప్పుడు రూ.175 ఛార్జీ ఉండగా.. దాన్ని కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి రూ.250కు సవరించింది. అలాగే ప్లాటినం డెబిట్ కార్డు ఛార్జీని రూ.250 నుంచి రూ.325కు పెంచింది.

ప్రైడ్, ప్రీమియం బిజినెస్ కార్డుపై రూ.350 వార్షిక నిర్వహణ ఛార్జీలను వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.425కు సవరించింది. కొత్త ఛార్జీలన్నింటికీ జీఎస్‌టీ అదనం.




# చెన్నైలో ఎన్ఐఏ దాడులు

**చెన్నై,మార్చి27(వెలుతురు):** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసును విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం చెన్నైలోని మూడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మార్చి 1న పేలుడు ఘటనలో ఇద్దరు అనుమానితులు చెన్నైలో మకాం వేసినట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వడంతో దాడులు ప్రారంభించారు. ఇప్పటికే కీలక నిందితుడిని గుర్తించిన కేంద్ర ఉగ్రవాద నిరోధక దర్యాప్తు సంస్థ అతడి ఆచూకీ కోసం గాలిస్తోంది. నిందితులు క్యాప్, మాస్క్ ధరించి ఉన్న విషయం తెలిసిందే. మార్చి 23న.. కర్ణాటకలోని తీర్థహళ్లి జిల్లా శివమొగ్గకు చెందిన కీలక నిందితుడు ముస్సావిర్ హుస్సేన్ షాజీబ్‌ను గుర్తించినట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. ప్రధాన నిందితుడిని గుర్తించేందుకు ఏజెన్సీ 1,000 సీసీటీవీ కెమెరాలను పరిశీలించింది. పేలుడు వెనుక శివమొగ్గ ఐఎస్ఐఎస్ మాడ్యూల్ హస్తం ఉండొచ్చని దర్యాప్తు సంస్థ వర్గాలు ముందుగా తెలిపాయి. అధికారుల సమాచారం ప్రకారం.. ఈ మాడ్యూల్‌కు చెందిన 11 మంది కర్ణాటకలోని తీర్థహళ్లిలో రాడికల్‌గా మారారు. ఆ తర్వాత వారు గత కొన్నేళ్లుగా దక్షిణ భారతదేశంలో తమ నెట్‌వర్క్‌ను విస్తరించారు. బాంబు పేలుడుకు సంబంధించిన సమాచారం అందించిన వారికి ఎన్ఐఏ రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. అనుమానితుడి సీసీ టీవీ చిత్రాలు, వీడియోలను కూడా విడుదల చేసింది. మార్చి నెల ప్రారంభంలో కర్ణాటక హోం మంత్రి గంగాధరయ్య పరమేశ్వర ఈ ఘటనపై మాట్లాడుతూ దర్యాప్తు బృందాలు నిందితులపై ఫోకస్ పెట్టాయని తెలిపారు. నిందితులను వీలైనంత త్వరగా పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు.

## లిక్కర్ కేసులో నిజాలు
# కేజ్రీవాల్ వెల్లడిస్తారు

మొదటిపేజీ తరువాయి..

రెండు రోజుల క్రితం కేజీవ్రాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజీవ్రాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుంటున్నారా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజీవ్రాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజీవ్రాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజీవ్రాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజీవ్రాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

## సిఎం రిలీఫ్ ఫండ్
# చెక్కుల కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై ఆనాడే నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది.

ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడింది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం.' అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.







## హిందువులపై దాడి చేయడమే

# మైనారిటీ డిక్లరేషనా?

- మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసినా స్పందించరా?
- దాడి చేసిన వాళ్లను వదిలి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న వాళ్లపై హత్యాయత్నం కేసు పెడతారా?
- చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా?.... బారికేడ్లు ఎందుకు పెట్టారు?
- స్టేట్ మెంట్ పేరుతో మహిళలను గుంజుకుపోయి కొడతారా?
- కాంగ్రెస్ పాలనలో హిందువులు బతికే పరిస్థితి లేదు
- రోడ్లపై హలీం సెంటర్లు పెడితే అడ్డుకోరు..
- గణేష్ మండపాలకు మాత్రం అనుమతి పేరుతో వేధిస్తారా?
- బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాల్సిందే
- బాధితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిందే
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బండి సంజయ్
- చెంగిచర్లకు భారీగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు
- బారికేడ్లు పెట్టి కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట
- ఉద్రిక్త పరిస్థితుల మధ్య కొనసాగిన బండి సంజయ్ చెంగిచర్ల పర్యటన

చెంగిచర్ల వెలుతురు మార్చి 27: "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న మైనారిటీ డిక్లరేషన్ అంటే హిందువులపై దాడులు చేయడమేనా? మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసిన వాళ్లంతా కాంగ్రెస్ దృష్టిలో లౌకిక వాదులా? దాడులు చేసిన దుండుగలను వదిలేసి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న బాధితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయడమే లౌకికవాదమా?'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం రోజున మధ్యాహ్నం మేడ్చల్ జిల్లాలోని చెంగిచర్ల విచ్చేసిన బండి సంజయ్ సంజయ్ అక్కడ పోలీసులు బారికేడ్లు విధించడంపై మండిపడ్డారు "చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా? మనం పాకిస్తాన్ లో ఉన్నమా? బంగ్లాదేశ్ లో ఉన్నామా? బాధితులంతా పేదలు. తిండికి లేక అల్లాడుతున్నవాళ్లు.వాళ్లను ఆదుకోవడానికి వచ్చే వాళ్లను కూడా అడ్డుకుంటారా?"అంటూ ధ్వజమెత్తారు.



చెంగిచర్లలో దాడులకు గురైన బాధితులను పరామర్శిం చేందుకు బండి సంజయ్ వస్తున్నారని తెలియడంతో వేలాది మంది బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు తరలివచ్చారు. 'జై శ్రీరాం' నినాదాలు చేస్తూ బండి సంజయ్ తో కలిసి బాధితుల వద్దకు



వెళ్లేందుకు యత్నించగా పోలీసులు బారికేడ్లు అడ్డుగా పెట్టారు. దీంతో ఆగ్రహానికి గురైన కార్యకర్తలు బారికేడ్లను తోసే శారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పలువురు కార్యకర్తలకు, పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. తోపులాటలో బండి సంజయ్ పడిపోతుండగా కార్యకర్తలు పట్టుకున్నారు.. అనంతరం పోలీసుల ఆంక్షల మధ్య కొద్దిమంది కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ బాధితుల ఇండ్ల వద్దకు వెళ్లి పరామర్శించారు. దాడులకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండి సంజయ్ బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడారు..

చెంగిచర్లలో సోమవారం జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. దురదృష్టం ఏమిటంటే ఇక్కడ జరిగిన వాస్తవాలను బయటకు వెళ్లకుండా పేద ప్రజలదే తప్పు అన్నట్లుగా పోలీసులు, కొందరు చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. నిజాం పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మ ఆడించారు. కేసీఆర్ పాలనలో రజాకార్ల పాలనను చూపించారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ పాలన ఎట్లుందో ఇప్పుడూ అదే జరుగుతోంది.

అసలేం జరిగిందంటే హెూలీ పండుగ రోజు భక్తి పాటలతో అమ్మవారిని కొలిచే సాంప్రదాయం ఇక్కడి ఎస్టీ సామాజికవర్గ ప్రజలది. కానీ కొందరు రోహింగ్యా ఫాల్తు నా కొడుకులు ఇక్కడికి వచ్చి పాటలు ఆపాలంటూ బెదిరించారు. వందల మంది సంఘ విద్రోహ శక్తులు మూకుమ్మడిగా బాధితుల ఇండ్లపైకి వచ్చి దాడులు చేశారు. మరణాయుధాలతో దాడి చేశారు. వాళ్ల దాడిలో రూప, సమ్మక్క, వరుణ్, అనీషాసహా పలువురికి తీవ్ర గాయాలైనయ్.

బాధితులు మసీదుకు వెళ్లలేదు. రోహింగ్యాలున్న ప్రాంతానికి వెళ్లలేదు. వాళ్లే బాధితుల వద్దకు వచ్చి దౌర్జన్యం చేసి చిన్నా పెద్దా మహిళలనే తేడా లేకుండా విచక్షణా రహితంగా దాడులు చేశారు.

తెలంగాణలో హిందువుల పరిస్థితి దారుణంగా ఉంది. హిందువులపై దాడులు జరిగితే శాంతి భద్రతల సాకుతో మీడి యాలో సైతం చూపడం లేదు. బైంసాలో



కూడా ఇదే జరిగింది. కానీ మసీదుపై కొన్ని రాళ్లు పడితే ఏదో జరిగిపోయిందని మీడియాలో చూపారు.. పోలీసులు, ప్రభుత్వం చెబితే శాంతిభద్రతల సాకుతో హిందువులపై దాడులు జరిగితే టీవీలో చూపకపోవడం దారుణం.

బాధితులు అత్యంత పేదవాళ్లు. నోరు లేని వాళ్లు. పొట్టకూటి కోసం రోజుకు రెండు వందల రూపాయల కూలీకి పనిచేసేటోళ్లు. వాళ్ల ఇండ్లు ఏ పరిస్థితుల్లో ఉన్నాయో చూశారు. అట్లాంటి వాళ్లపై విచక్షణారహితంగా దాడులు చేస్తే కూడా ప్రపంచానికి మీడియా వాస్తవాలు చూపకపోవడం న్యాయమా? రెండు చేతులెత్తి జోడిస్తున్నా. వాస్తవాలను ప్రపంచానికి చూపాలని కోరుతున్నా. అనీషా అనే మహిళను జైల్లో వేశారు..

నేనడుగుతున్న దాడి చేసిందెవరు?... వాళ్లు దాడులు చేస్తే బాధితులపైనే కేసులు పెట్టి జైలుకు పంపడం ఎంత వరకు న్యాయం? ఇదేమని అడిగితే ఆస్తులు పంచుకున్నట్లుగా బాధితులను ఐదుగురిని జైలుకు పంపినందుకు దాడులు చేసిన వారిలో ఐదుగురిపై మాత్రమే కేసు పెడతారా?

కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్ అంటే ఇదేనా?.... హిందువులు ఎటైనా పోనీవ్వండి.. మైనారిటీలు ఏదైనా చేసుకోవచ్చని ఈ దాడుల ద్వారా తెలంగాణ ప్రజలకు చెప్పాలనుకుంటున్నారా? పేదలపై దాడులు చేయించడానికే అధికారంలోకి వచ్చారా? బాధితుల చేతుల్లో మరణాయుధాల్లేవు. దాడులు చేస్తుంటే ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే హత్యాయత్నం కేసు ఎట్లా పెడతారు?



సీఐ గోవింద్ రెడ్డి, ఎస్ఐ అనిల్ మహిళలని కూడా చూడకుండా విచక్షణారహితంగా కొట్టి చిత్రహింసలు పెడతారా? పైగా ఆయనే కొట్టి ఆయనే పడిపోయి తనను చంపబోతున్నా రంటూ ఎదురు కేసులు పెట్టాలని చూస్తున్నారు.. అట్లాంటి పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

ఇంకా బాధాకరమేమిటంటే ఇదేమైనా నిషేధిత ప్రాంతమా? బాధితులకు తినడానికి తిండిలేక ఇబ్బంది పడుతుంటే.. తాగడానికి పాలు లేక పసిపిల్లలు అల్లాడుతుంటే అట్లాంటి వాళ్లకు సాయం కూడా చేయకుండా బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్నారు. చెంగిచెర్ల ఏమైనా నిషేధిత ప్రాంతమా? ఇదేమైనా రాచరిక వ్యవస్థనా? ఇంకా రజాకార్ల పాలనలో ఉన్నామా? చట్టం కొందరి చుట్టమైంది. వీటిని సహించే ప్రసక్తే లేదు..

కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిన హిందూ సమాజం గుండె మీద చేయి వేసుకుని ఆలోచించండి. మీరు ఓటేసి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ఎవరికి కొమ్ము కాస్తుందో పేదలపై ఏ విధంగా లాఠీ ఛార్జ్ చేసి వేధిస్తుందో ఒక్కసారి ఆలోచించండి.. ఇట్లాంటి వాటిని ఎదుర్కొంటూ పేదలకు అండగా నిలబడ్డ బీజేపీని మతోన్మాద పార్టీ అంటూ ముద్ర వేస్తారా? పేదలపై దాడులు చేసిన ఉన్మాదులు లౌకిక వాదులా?

హిందువులారా... కాంగ్రెస్ పాలనలో బతికే పరిస్థితి లేదు. గణేష్ మండపాలు పెట్టుకోవాలంటూ నానా రకాల అనుమతుల పేరుతో వేధిస్తారు. కానీ రంజాన్ సందర్భంగా హరీస్, హలీం దుకాణాలు రోడ్లపై పెడితే అడ్డుకోరు గంట గంటకు నమాజ్ పేరుతో విపరీతమైన సౌండ్ పెట్టి వేధిస్తున్నా మేం మాట్లాడ కూడదు కానీ మేం భక్తి పాటలు పెట్టుకుంటే మాత్రం దాడులు చేసినా పట్టించుకోర్లా? రంజాన్‌కు సెలవులిస్తారు. ఉద్యోగులకు టైమింగ్ లో మినహాయింపు ఇస్తారు. కానీ అయ్యప్ప, అంజన్న, శివ మాల ధరించిన భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపు ఇవ్వరు. ఇదేనా లౌకిక వాదమంటే...

నేను డిమాండ్ చేస్తున్నా... బాధితులకు పూర్తి న్యాయం చేయాలి. బాధితులపై దాడులు చేసిన సీఐ గోవింద్ రెడ్డి, ఎస్ఐ అనిల్‌ను సస్పెండ్ చేయాలి. దాడులకు పాల్పడ్డ దుండులను కఠినంగా శిక్షించాలి. బాధితులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి.

### బాధిత మహిళలు మీడియాతో ఏమన్నారంటే...

మేం భక్తి పాటలు పెట్టుకుంటే వాళ్లు మాపై దాడి చేశారు. పోలీసులు కూడా వాళ్లవైపే ఉన్నారు. మా ఆయనను పోలీసులు గుంజుకుపోయి కొట్టారు. పోలీసులు కూడా వాళ్లకే వత్తాసు పలుకుతున్నరు. మాకు ముందు వెనుకా ఎవరూ లేరు.. మీరు(మీడియా) కూడా న్యాయం వైపు లేకపోతే ఇక మమ్ముల్ని కాపాడేదెవరు?

### గర్భిణీ మహిళ :

మేం మా ఇంటి వద్ద ఉంటే.. మీ స్టేట్‌మెంట్ తీసుకోవాలంటూ బలవంతంగా పోలీసులు మమ్ముల్ని సంతకాలు చేయించుకోవాలని చూశారు. మేం సంతకాలు పెట్టకపోతే మమ్ముల్ని బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించుకుని గర్భిణీ అని కూడా చూడకుండా నన్ను స్టేషన్ లో కూర్చోబెట్టారు. విచక్షణారహితంగా కొట్టారు.





# సంపాదకీయం..

## మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు!

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమా నాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఎపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాలను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట్, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇడి రంగంలోకి దిగడం లేదు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి.

తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండడు. ఇక కేజ్రీవాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్ట్‌ను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజ్రీవాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢిల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢిల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురు గాలి తప్పదని భావించి ఉంటుంది. కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులుతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢిల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకో వచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగా లాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్÷-ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు. అలాగే గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ వల్ల బీజేపీకి వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను బీజేపీలో చేర్చుకోవల్సివచ్చింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పార్టీ నేతలను అరెస్టు చేయడం, ప్రత్యర్థులపై ఏజెన్సీలను ప్రయోగించడం వంటి చర్యల ద్వారా తమ పార్టీ బలం పెంచుకోగలమని బీజేపీ నేతలు అనుకుంటే అది పొరపాటు కాగలదు. అక్రమార్కులను నిజంగానే లోపల వేస్తున్నదని గట్టిగా నమ్మిక వస్తే తప్ప బిజెపివన్నీ రాజకీయ ఎత్తుగడలుగానే ప్రజలు భావిస్తారు. అందువల్ల ఇలాంటి చర్యలకన్నా ప్రజలకు ఏం మంచి చేస్తే తమ వెంట ఉంటారో ఆలోచన చేస్తే మంచిది.

## రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు

ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని కేటీఆర్ పేర్కొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

## కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు

ఇజ్రాయెల్ చేస్తున్న దాడిలో ఎంతో మంది బలైపోతున్న, గాజ స్మశాన వాటికను తలపిస్తున్న హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఇజ్రాయెల్ ఉంది. ఐక్య రాజ్య సమితి భద్రతమండలిలో కాల్పుల విరమణకు మొజాంబిక్ తీర్మానం చేయగా చాలా అరబ్బీక్ దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. భద్రతా మండలిలో మొత్తం 15 దేశాలు ఉంటాయి. ఇందులో ఐదు శాశ్వత సభ్య దేశాలు, మిగిలినవి తాత్కాలిక సభ్య దేశాలు. ఈ తీర్మాణానికి 14 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి.

అమెరికా ఓటు వేయక, మిన్నకుండిపోయింది. దానితో తీర్మానం నెగ్గింది. ఇప్పుడు ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయక తప్పదు. ఒకవేళ తీర్మానం ఉల్లంగిస్తే ఇజ్రాయెల్ ఏకాకి అవుతుంది. రంజాన్ మాసం ముగింపుకు వచ్చింది. అయినా ఇంకా ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తూనే ఉంది ఇజ్రాయెల్ దాడి ఆగేటట్లు కనపడలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పాటించేటట్లు కనపడటం లేదు. కారణం అది రష్యా, ఉక్రైన్ యుద్ధం నిలుపుదల చేయలేదు. పైగా సమితి కార్యదర్శి గుటేర్రస్ మాటలు అవి పట్టించుకోకపోవటమే. అదే బాటలో ఇజ్రాయెల్ నడుస్తుందేమో ననిపిస్తోంది. ఇక ఐక్యరాజ్య సమితి మాటలకు విలువ ఎక్కడ ఉంది. దేశాల మధ్య సయోధ్య, శాంతి పరిరక్షణ, సహాయ సహకారాలు అనే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఏర్పడింది. ఇప్పుడు దాని మాటే వినకపోతే ఐక్యరాజ్య సమితి ఉండి ఏమి లాభం.

దేశాలు సొంత నిర్ణయాలతో ముందుకు పోతున్నాయి. దాని వల్ల వచ్చే దుష్పరిణామాలు గ్రహించడం లేదు. ఇదే ఇప్పుడు జరుగుతోంది. ఎన్ని తీర్మాణాలు చేసినా ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయదు. అది తీవ్ర పట్టుదలతో ఉంది. హమాస్ ను అంతం చేయాలనే పట్టుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ రంగం లో ఒంటరి అయినా ఫర్వాలేదు అనే మిషతో ఉంది. రంజాన్ మాసం అని కూడ పట్టించుకోలేదు. మా మీద దాడి జరిగి నప్పుడు, మా పౌరులు, మహిళలు, పిల్లలు వారి దాడికి బలైనప్పుడు వీళ్ళు స్పందించలేదే. పైగా ఇప్పుడు కాల్పుల విరమణ చేయమంటున్నారు అనే వాదన ఇజ్రాయెల్‌దిగా కనిపిస్తోంది. కాల్పుల విరమణ అమెరికా చేయమన్నా కూడ ఇజ్రాయెల్ లక్ష్య పెట్టలేదు.




అందు నిమిత్తమే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అమెరికా వెళ్ళలేదు. ఇంతవరకు ఇజ్రాయెల్ పక్షనా ఉన్న అగ్రదేశం హాటాత్తు గా కాల్పుల విరమణ పాటించండి అని చెప్పటం ఇజ్రాయెల్ కు రుచించడం లేదు. ఒక వేళ కాల్పులు విరమిస్తే అది అది 'గాజా' కు అవకాశంగా మారుతుంది అనే ధోరణి లో ఇజ్రాయెల్ ఉంది. అందుకనే తమ దాడిలో చిన్నారులు, పౌరులు, మహిళలు బలి అయినా ఇజ్రాయెల్ కనికరించడం లేదు. చేసిన తప్పు అది అనుభవించాల్సిందే అనే కక్ష కనపడుతోంది. ఇప్పుడు కాల్పుల విరమణ, అది రంజాన్ మాసం ముగింపు దశలో పాటిస్తే ఎవరు హర్షిస్తారు, ఒక్క అరబిక్ దేశాలు తప్పా. కాల్పుల విరమణ తప్పక చేయాలి, భద్రతా మండలిలో తీర్మానం ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా వచ్చింది అని సమితి కార్యదర్శి చెప్పినా ఇజ్రాయెల్ పాటిస్తుందా!లేదా అనేది కచ్చితంగా తెలియడం లేదు.



- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా,93915 23027

## కార్పొరేట్ క్రీడలో బలవుతున్న పిల్లలు

కోచింగ్ సెంటర్లల చేరిన వారు సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోట లాంటి పట్టణాల్లో వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. గురుకులాల్లో సైతం విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం చూస్తున్నాం. తల్లిదండ్రులు కూడా పిల్లలను రుద్దాలనే ప్రయత్నాల్లో ప్రాణాలు పోయాక ఆవేదన చెందుతున్నారు. ఇందుకు గల కారణాల గురించి మాట్లాడిన ప్రతిసారీ పిల్లలపై రుద్దుతున్న చదువు...ఒత్తిడి అంశం బలంగా కనిపిస్తున్నది. గతంలో నీరదారెడ్డి కమిటీ చేసిన సూచనలు బుట్టదాఖలు అయ్యాయి. వాటి గురించి ఎవరూ మాట్లాడడం లేదు. అప్పుడు చాలామంది పిల్లలకు ఆసక్తి ఉన్న చదువుల గురించి, ఒత్తిడి తట్టుకునే మానసిక సంసిద్ధత గురించి, కౌన్సిలింగ్ వంటి చర్యల గురించి ఎన్నో సూచనలు సలహాలు వస్తున్నాయి. ఆ తరవాత వాటిని అంతా మరచి పోతున్నారు. విద్యార్థుల ఆత్మహత్య లు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వాలు అధికారిక సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, తూతూ మంత్రంగా కొన్ని ప్రకటనలు చేసి చేతులు దులుపుకోవడం ఆనవాయితీగా మారింది.ఆత్మహత్యల సంఘటన తరవాత కొంత ఆందోళన చేయడం అంతా సద్దుమణిగి పోవడం చూస్తున్నాం. అలాంటి మరొక మరణం సంభవించే వరకూ అందరూ మౌనం వహించడం జరుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడానికి ఏర్పాటైన ప్రొఫెసర్ నీరదా రెడ్డి కమిటి కార్పొరేట్ కాలేజీలను 'కాన్సంట్రేషన్ కాంప్స్'గా అభిశంసించి, విలువైన సిఫార్సులు చేసింది. అయితే ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాల వల్ల, ఆ సిఫార్సు లేవీ ఆచరణకు నోచుకోక బుట్టదాఖలయ్యాయి. ఒత్తిడి కలిగించే చదువుల గురించి గాక, ఆ ఒత్తిడి నివారణ గురించి ఎందుకు మాట్లాడడం లేదన్ని ముఖ్యం. అంతులేని ఒత్తిడిని కలిగించే ఈ చదువుల విధానానికి రూపకల్పన చేసింది ఎవరన్నది కూడా ముఖ్యం. స్కూళ్లు, కాలేజీల్లో కార్పోరేట్ కల్చర్ వచ్చాక తీవ్ర ఒత్తిడి పెరిగింది. వారిని మిక్సీలో వేసి రుబ్బుతున్నారు. దీంతో పిల్లలు ఒత్తిడి తట్టుకోలేక పోతున్నారు. పిల్లలకు



మంచి ప్రమాణాలతో విద్యనందించే బాధ్యతను విడనాడి, ప్రైవేటీకరణకు ఊతమిచ్చి, అక్కడితో ఆపకుండా అక్రమంగా గొలుసుకట్టు కార్పొరేట్ విద్యాసంస్థలను అనుమతించి, వాటిలో అతికొన్నింటిని గుత్తాధిపత్యం వహించే స్థాయికి తెచ్చిన దాంట్లో ప్రభుత్వాలదే బాధ్యత. విద్యా వ్యాపార పోటీలో మార్కులు, ర్యాంకులే పరమావధిగా తయారై, వాటి ఆధారంగా పిల్లల సెక్షన్స్ విడదీయడం జరుగుతోంది. దీనితో తక్కువ మార్కులు, తక్కువ ర్యాంకులు వచ్చిన పిల్లలలో న్యూనతాభావం పెంపొంది, మరింత ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే ఆ సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులపై, పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఈ అవాంఛనీయ, అశాస్త్రీయ పోటీ మంటల్లో పిల్లలు శలభాల్లా బలైపోతుంటే, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల నుంచి లబ్ది పొందుతున్న పార్టీలు మాత్రం ఇలాంటి ఘటనలపై పెద్దగా స్పందించడం లేదు. అధిక ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకున్న నగరాలు, మహానగరాల నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే కళాశాలల్లో ప్రవేశం పొందగలుగుతున్నారు. ప్రభుత్వాల విధానాలు ప్రజల జీవితాలను అంతటా ప్రభావితం చేస్తున్నప్పుడు ప్రజలు కూడా అటే మొగ్గ చూపుతున్నారు. ఆస్తులు అమ్మైనా, అప్పులు చేసైనా, తల తాకట్టు పెట్టైనా పేరు మోసిన, బ్రాండ్ ఇమేజ్ ఉన్న విద్యా సంస్థలలో చదివించాలని తాపత్రయపడుతుండడం వల్ల కూడా పిల్లలు బలవుతున్నారు. ఈ క్రమంలో పాలకులు ప్రభుత్వ విద్యా సంస్థలను భ్రష్టు పట్టించాయి. అక్కడ వారు కోరుకున్న చదువులు రావనే భావం తల్లిదండ్రులలో బలంగా నాటుకు పోయింది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకున్న కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ప్రచారం తల్లిదండ్రులను ఆకట్టుకుంటోంది. నిజానికి స్కూళ్లలో ఒకే రకమైన సంస్కృతి కి విద్యాశాఖ ఇప్పటికైనా కృషి చేయాలి. పేద,ధనిక తేడా లేకుండా చేయాలన్న సంకల్పం చాటాలి. పాఠశాల స్థాయిలోనే ఎలాంటి భేదభావాలు లేకుండా పిల్లలు చదువుకోగలిగేలా చూడాలి. పిల్లల్లో ఎలాంటి విభేదాలు రాకుండా విద్యావిధానం సాగాలి. అప్పుడే ఓ మంచి సమాజం ఎదగ గలదు. విద్యా సంస్థల్లో ఒత్తిడిని జొప్పించాలని చూడడం సరికాదని పెద్దలు గుర్తించాలి. ఇందుకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది.

## పెరుగుతున్న విద్యుత్ వినియోగం

నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం



నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జీవితనావను నెట్టాల్సిందే ! (ఆధ్యాత్మిక చింతన)

తిరుమల,మార్చి26(ఆర్ఎన్ఎ): పదమూడేళ్లు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం..బతుకంతా అడవుల పాలు. అయినా సరే- పాండవులు బతికారు. శ్రీరాముడు బతికాడు. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళ్లులేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్లు జల్లుతూ ఉండాలి. అప్పుడు బతుకు వృక్షం పచ్చగా ఎదుగుతుంది. మనం వృక్షాలుగా మారితే చిలుకలు వాటంతట అవే వచ్చి వాలుతాయి. కోకిలలు చెట్లను వేదికలు చేసుకుని కచేరీలు చేస్తాయి. బతుకు ఒక పాట. హాయిగా పాడుకోవాలి. బతుకు ఒక ఉత్సవం. ఆనందానికి అర్థం చెప్పాలి. విషాదంగా ఉండటం ఆధ్యాత్మికత అని ఎవరూ చెప్పలేదు. విషాదాన్ని జీవితం నుంచి తరిమికొట్టడమే దివ్యమైన జీవితం! అజ్ఞానమే బతుకును అవగాహనకు రానివ్వకుండా చేస్తుంది. మొత్తం బతుకంతా బతకడానికే వచ్చింది. ఏదో ఒక పడవ తీసుకుని, ఎవరికి వారే సరంగులై నది దాటి ఒడ్డు చేరుకోవాలి. మరో ప్రయాణం మొదలు పెట్టాలి. ఈ యాత్ర ఆగదు. ఇది బతుకు యాత్ర..



## ఆలయ పునఃనిర్మాణ పనులను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలనీలో ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, దుర్గమాత ఆలయ పునః నిర్మాణ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రసన్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో బుధవారం దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంత నిలయాలని, ఆలయానికి తన వంతు సహకారం అందిస్తాని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటసేనా రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపిస్తాం : దొడ్ల రామకృష్ణ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపిస్తామని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ముఖ్య నాయకులు క్రిస్టియన్ సోదరులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, మల్లేష్, ఇశ్రాయిల్, సత్యరాజు, శామ్యూల్, నాగభూషణం, ఫారూఖ్, నాగరాజు, కేబుల్ సాయి, ఖలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన మీనేపల్లి కలాన్ విద్యార్థులు...

### హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయులు...
### జిల్లా స్థాయిలో మా విద్యార్థులు విజయం సాధిస్తారు...
### ధీమా వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయులు రవీందర్...

**నవాబు పేట్ (వెలుతురు న్యూస్):**
జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం మీనేపల్లి కలాన్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రవీందర్ తెలిపారు.బుధవారం గవర్నమెంట్ ఇంటర్ కాలేజ్ నందు శిక్షణ



ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీల్లో మోమిన్ పేట్,నవాబు పేట్ మండలాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో నవాబుపేట మండలం మీనేపల్లి కలాన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజయం సాధించి జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయికి మా పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండల స్థాయిలో విజయం సాధించడానికి మా పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ ఫౌండేషన్ వారి కృషి అమోఘమని తెలిపారు.వారి సహకారంతోనే జిల్లాస్థాయిలో కూడా మా పాఠశాల విద్యార్థులు విజయం అందుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలు ఎండుతున్నా పట్టింపు ఏదీ

### మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

**పెద్దపల్లి,మార్చి27(వెలుతురు న్యూస్):** నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, పెద్దపలి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బుధవారం జిల్లాలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట గ్రామాల మధ్య హుస్సేన్ మియా వాగు వెంట సాగునీరందక ఎండుతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. చీకురాయి శివారులో ఎండుతున్న వరిపంటను చూసి రోదిస్తున్న రైతు ఆకుల వెంకటేష్‌ను ఓదార్చారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి కొచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. తక్షణమే రైతులకు సాగు నీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.

# ఘనంగా సినీ నటుడు రాంచరణ్ జన్మదిన వేడుకలు..

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మెగాస్టార్ చిరంజీవి తనయుడు సినీనటుడు గ్లోబల్ స్టార్ట్ రామ్ చరణ్ 39వ పుట్టిన రోజు వేడుకలు బుధవారం మెగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రామ్ చరణ్ యువత అరవింద్ చెర్రీ , సందీప్ ధనపాల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడుతో కలసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడమంటే ప్రాణం దానం చేయడమేనని, నేటి యువత మానవతా దృక్పథంతో సమాజంలో సేవా కార్యక్రమాలలో పాల్గొనడం గర్వించదగ్గ విషయమని, ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కొరకు రక్తదానమనే



విధానాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చిన మెగాస్టార్ చిరంజీవి, బ్లడ్ బ్యాంకు ద్వార దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మెగా అభిమానులను ప్రోత్సహిస్తున్న ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ రాంబాబు, ఛట్టో రాంబాబు మరియు కొల్లా శంకర్, పి.సుభాష్, షణ్ముఖ, నూతి రాంబాబు, పులగం సుబ్బు, మధుసూధన్ రెడ్డి, సుధాకర్, నవీన్, అంజి, అభిమానులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి సమావేశం..

### ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతిభీం భరత్
### నవ పేట మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ప్రభావతి...

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతిఆనందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల మహిళ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి మహిళ ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతిభీం భరత్ హాజరైయ్యారు.గత నెల నుండి నవాబ్ పేట్ మండలంలో మండలంలోని అన్ని గ్రామాలలో మహిళ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులను నియమించడం జరిగింది. కావున వారికీ నియామక ధ్రువీకరణ పత్రాలను రంగారెడ్డి ఉపాధ్యక్షురాలు జ్యోతిభీమ్ భారత్, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి ఉపాధ్యక్షురాలు జ్యోతిభీం భారత్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు.మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని చెప్పారు. ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కోసం కాకుండా 50 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని అన్నారు.ఓ పురుషుడు ఆర్థి కంగా కానీ రాజకీయంగా కానీ ఎదగాలంటే అతని వెనకాల ఉన్నటువంటి మహిళకు ఓర్పు అనేది చాలా ఎక్కువ ఉంటుందని అన్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్



రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేసి రంజిత్ రెడ్డి గెలుపు కొరకు కృషిచేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకుండా చూడాలని చెప్పారు. రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ పుష్ప, శంకర్ పల్లి మండల అధ్యక్షురాలు నాగమణి,ఉపాధ్యక్షురాలు,చిట్టిగిద్ద ఎంపిటిసి ఏక్బాల్, మాదవి, సుశీల, జ్యోతి, బాలమణి, పూజ, సహిత, కాంగ్రెస్ నాయకులు సదానంద్, బందయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కోటిపల్లి మండల బీ వీ హెచ్ పి కమిటీ ఎన్నిక..

### నూతన అధ్యక్షునిగా కొత్త జర్నయను ఏకగ్రీవంగాఎంపిక...
### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ..

**నవాబు పేట్ (వెలుతురు న్యూస్):**
భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో కోటిపల్లి మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కొత్త జర్నయ ,తండ్రి మల్లయ్య ,గ్రామం కొత్తపాలి మండలం కోట్ పల్లి మండలం వికారాబాద్ జిల్లాకు చెందిన జర్నయను,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తరుపున



కోట్ పల్లి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సందర్భంగా కోటపల్లి మండల అధ్యక్షులు జర్నయ గారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని ప్రతి నెల ఇచ్చే ఆసరా పింఛన్లు ఒకటో తారీకు నుండి 5తారీకు వరకు ఇవ్వాలని వాళ్ళు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగుల దివ్యాంగులకు ఉపాధి చూపించాలని, అదేవిధంగా బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ అదేవిధంగా వికారాబాద్ జిల్లా దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పరిగి మండల అధ్యక్షులు చంద్రయ్య , తూర్పు రామయ్య, సిద్ధి ఆనందం, నవనీత, బండి యశోద .తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

### ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు
# ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**కొల్చారం, 27 మార్చ్ 2024 (వెలుతురు న్యూస్):**
టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ఆవుల రాజిరెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆవుల రాజిరెడ్డి నేతృత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మండలం తరపున భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



దేవన్న గారి శేఖర్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చనపల్లి శ్రీరాములు, బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం, అంసాని పల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్, చిన్న గణపురం పిఎసిఎస్ చైర్మన్ మందా నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవదాస్, ఆశన్నగారి శ్రీశైలం, సత్యనారాయణ అంజా గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సమీర్, కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన
# కౌన్సిలర్ జొన్నాడ రాములు

**శంకర్‌పల్లి, మార్చి 27 (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన నివాసం లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎలక్షన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి జి రంజిత్ రెడ్డి తో కలిసి పాలుగోన్న శంకర్ పల్లి మున్సిపల్ 8వ వార్డ్ కౌన్సిలర్ జొన్నాడ రాములు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సారి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, తేజస్, అనంత్ రెడ్డి, బలవంత్ రెడ్డి, కౌన్సిలర్ లు లావణ్య సంతోష్, మరియు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా
# అధికారులు చర్యలు తీసుకోవాలి
### - ఎంపీడీవో వెంకయ్య గౌడ్

**శంకర్‌పల్లి, మార్చి 27 (వెలుతురు):** గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం, శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల ఇంచార్జ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలు ముదురుతున్నందున గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఇంటి పనులు, ఇతర పనులు 100% వసూలు చేయాలని తెలిపారు.



ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని చెప్పారు. ఎన్నికల కోడును సజావుగా నిర్వహించాలని చెప్పారు. ఎక్కడైనా రాజకీయ నాయకుల పోస్టర్లు ఉంటే వాటిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గీత, మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ ప్రియాంక, వెటర్నరీ డాక్టర్ జయసుధ, ఏపీవో నాగభూషణం, మిషన్ భగీరథ అధికారి చంద్రమోహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏ ఈ యుగంధర్ రాజు, గ్రామాల ప్రత్యేక హోదా అధికారులు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి రవాణాపై కొరడా దులిపిన పోలీసులు

**కొల్చారం, 27 మార్చ్ 2024 (వెలుతురు న్యూస్):**
కొల్చారం మండలంలో, అక్రమ ఇసుక, మట్టి రవాణా దారులపై కొల్చారం పోలీసులు కొరడా జులిపించారు. కుల్చారం మండలం వెంకటాపురం గ్రామ శివారులోని అసైన్డ్ భూమి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని పోతంశెట్టిపల్లి గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం రాత్రి గస్తీ నిర్వహించి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




తుక్కాపూర్ గ్రామం నుండి కూడా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉందని, తాము పకడ్బందీ గస్తీ నిర్వహిస్తున్నామని ఎవరైనా పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి కేసులు పెడతామన్నారు. ఇతర మండలానికి చెందిన వ్యక్తులు కొల్చారం మండలంలో మట్టి మాఫియా కు తెగబడుతున్నట్లుగా సమాచారం ఉన్నదని, అటువంటివారు వెంటనే అక్రమ దందాలు మానుకోవాలని, ఇతర ఉపాధి పనులు చేసుకోవాలని హితవు పలికారు. అలాగే ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.





# ప్రమాణాలకు నామాలు...

"వ్యాపారమే పరమావధి.. సేవల్లో మాత్రం అధమస్థితి.. లైసెన్స్ తీసుకొనే సమయంలో వినియోగదారుల సేవలేముఖ్యం.. లాభాపేక్ష చూపబోమని.. నిబంధనల ప్రకారం సౌకర్యాలు కలిపిస్తామని నమ్మబలుకుతారు. తీరా లైసెన్స్ చేతిలో పడ్డాక "సేవలా.. అబ్బే ఉత్తుత్తే " అంటూ దాటవేస్తున్నారు.పెట్రోల్ బంకుల యజమానులు."

**పెట్రోల్ బంకుల్లో కానరాని సౌకర్యాలు...!!**
**నిబంధనలకు బంకు నిర్వాహకులు తిలోదకాలు...!!**
**అందుబాటులో లేని సౌచాలయాలు...!!**
**నిరుపయోగంగా గాలినింపే యంత్రాలు...!!**
**తాగునీటి ఏర్పాటు మృగ్యం...!!**
**కనిపించని ఫస్ట్‌ఎయిడ్, ఫిర్యాదు పెట్టెలు..!!**
**వినియోగదారులతో కొందరు సిబ్బంది దురుసు ప్రవర్తన...!!**
**పట్టించుకోని సంబంధిత అధికారులు...!!**

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు చట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కు తిలోదకాలు ఇస్తున్నారు. పెట్రోల్‌బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు.. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభు త్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ అవి ఎక్కడా అమ లు కావడం లేదు. తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

### టైర్లలో గాలి..!!

పెట్రోల్‌బంకుల్లో వినియోగదారుల వాహనాల టైర్లకు గాలిని ఉచితంగా నింపాలి. ప్రతీబంకులో గాలి నింపే యంత్రం విధిగా ఉండాలి. వాహనదారులు టైర్లలో గాలి నింపమని కోరితే కొన్ని బంకుల్లో నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. యంత్రం పని చేయడం లేదని, సిబ్బంది లేరని తప్పించుకుంటున్నారు.

పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని బంకుల్లోకి లారీలు, ట్రక్కుల వంటి భారీ వాహనాలు వస్తుంటాయి. వాటికి సైతం గాలి నింపేందుకు నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. చాలాచోట్ల యంత్రాలు కనిపించకుండా ఏర్పాటు చేసి వాడకుండా వదిలేస్తున్నారు.

కొన్ని బంకుల్లో టైర్లకు గాలి నింపేందుకు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ. 5, కార్లు, ఇతర భారీ వాహనాలకు రూ. 10 అడిగి మరీ తీసుకుంటున్నారు. గాలి యంత్రాలను బంకు నిర్వాహకులు సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినవి కావు. చమురు సంస్థలే ఏర్పాటు చేస్తాయి. అలాగే ట్యూబ్‌లెస్ టైర్లలో నైట్రోజన్ నింపాలి. ఈ సౌకర్యం కొన్ని బంకుల్లో కల్పించడం లేదు.

### సౌచాలయాలేవి...??

ప్రతీ బంకులో మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలి. చాలామంది బంకుల నిర్వాహకులు మూత్రశాలల బోర్డు లు పెట్టారు కానీ.. వాటి నిర్వహణ మరిచారు. వాటిని ఉపయోగించుకుండా నిరుపయోగంగా ఉంచడానికి అనేక కుంటి సాకులు చెబుతున్నారు. చాలాబంకుల్లో ఇతరులకు అనుమతించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అసలే రానివ్వడం లేదు.

### తాగునీరు ఉండదు.!!

పెట్రోల్ బంకుల వద్ద తాగునీటి వసతి కూడా ఉండాలి. కానీ చాలా బంకుల్లో ఈ సౌకర్యం క ల్పించడం లేదు. తాగునీటి సదుపాయం కల్పించడానికి పంపు నిర్వాహకుడు ఆర్వో యంత్రం, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాలి. కానీ నిర్వాహకులు ఇదేం పట్టించుకోవడం లేదు. వేసవి కాలంలో ఎండలో ప్రయాణిస్తూ ఇంధనం నింపు కునేందుకు బంకులకు వచ్చేవారు దాహార్తి తీర్చుకోవడానికి సహజంగానే తాగునీటి కోసం చూస్తారు. కానీ ఆ సౌకర్యం లేకపోవడంతో బయటనే వాటర్ బాటిళ్లు కొనుగోలు చేసి దప్పిక తీర్చుకోవలసి వస్తోంది.

### ఫిర్యాదుల పెట్టె ఏదీ..?

ప్రతీ బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. ఇందులో వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. పలు పెట్రోల్ బంకుల్లో కల్తీపెట్రోల్ అమ్ముతున్నారన్న ఫిర్యాదులు తరుచూ వినపడుతున్నాయి. వాహనదారుడికి అనుమానం కలిగినా, లేదా నిజంగానే కల్తీ పెట్రోల్ పోసినా, తక్కువ పోసినా, ఫిల్లింగ్ మిషన్లు సాంకేతిక లోపం వల్ల సరిగా పని చేయకపోయినా ఫిర్యాదు నమోదు చేయడానికి ఈ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలి. అలాంటి దాఖలాలేవి కనిపించడం లేదు.

### నీడ కరువు..!!

పట్టణం,గ్రామీణ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో కొన్నిటికి పైకప్పులు కూడా పూర్తిగా లేవు. ఇంధనం నింపుకోవడానికి వచ్చే వాహనదారులు ఎండలో, వానలో ఉండాల్సి వస్తోంది. ప్రతీ పెట్రోల్ బంకులో ఫిల్లింగ్ యంత్రాలతో సహా ఆవరణ పూర్తిగా నిండి ఉండే పైకప్పు ఉండాలి. కొన్ని చోట్ల ఫిల్లింగ్ యంత్రాల వరకే పైకప్పు ఉండడంతో వాహనదారులు ఇంధనం నింపుకోవడానికి తమ వంతు వచ్చే వరకు ఎండలో నిలబడాల్సి వస్తోంది.

### సిబ్బంది దురుసుతనం..!!

పెట్రోల్ బంకుల్లో పని చేసే కొందరు సిబ్బంది వినియోగ దారుల పట్ల తరుచూ దరుసుగా ప్రవరిస్తున్నట్లు ఫిర్యాదులు న్నాయి. బంకుల్లో పెట్రోల్, లేదా డీజిల్ పోయించుకునే క్రమంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంధనం త క్కువ పోయడం పరిపాటిగా మారింది. ఇదేమిటని ప్రశ్నించి న వాహనదారుల పట్ల దురుసుగా ప్రవరిస్తున్నారు. అంతగా అయితే మరో లీటరు పోయించుకుని చూడు అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

### తనిఖీలేవి...?

పెట్రోల్‌బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడం లేదు. పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు తనిఖీ చేసి లేకుంటే జరిమానా విధించవచ్చు. లేదా బంకులను మూసివేయవచ్చు. కానీ ఇప్పటి వరకు ఇలా జరిగిన దాఖలా ఒక్కటి కూడా లేదు.

### వాహనదారుల సొమ్ముతోనే..!!

పెట్రోల్‌బంకుల్లో కనీస సౌకర్యాలను కల్పించడానికి వాటి నిర్వాహకులు సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నది ఏమీ లేదు. అది వినియోగదారుల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదే. లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌కు వినియోగదారుడు పెట్రోల్ బంకుల వారికి 4నుంచి 6 పైసలు మరుగుదొడ్ల, మూత్రశాలల నిర్వహణ కోసం చెల్లిస్తున్నాడు. టాయిలెట్ నిర్వహణ వ్యయం కింద అన్ని పెట్రోల్ బంకులు వినియోగదారురుల నుంచి ఈ విధంగా వసూలు చేస్తున్నాయి. సగటున ఒక పెట్రోల్ బంకులో రోజుకు 10వేల లీటర్ల చమురు అమ్మితే టాయిలెట్స్ నిర్వహణ వ్యయం కింద ఆ బంకుకు వచ్చే ఆదాయం రోజుకు రూ. 600 అంటే నెలకు రూ. 18వేలు అన్నమాట.

ఈ డబ్బుతో టాయిలెట్, మంచినీరు ఇతర సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకులదే. చాలా మంది ప్రయాణంలో ఉన్నవారు టాయిలెట్ అత్యవసరం అయినప్పుడు పబ్లిక్ టాయిలెట్స్ కోసమో, నిర్మానుష్య ప్రదేశాల కోసమో వెతుకుతారు. కానీ పెట్రోల్ బంకుకు వెళ్లరు. అత్యవసర సమయాల్లో దర్జాగా బంక్‌ల్లోని టాయిలెట్లకు వెళ్లవచ్చు. అది వినియోగదారుల హక్కు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాలి.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న
# టిప్పర్లు పట్టుకున్న పోలీసులు...!!


**విచారణకు పంపాం..జరిమానా వేయలేదు...!!**
**నవాబ్ పేట్ తహసీల్దార్ జయరాం వివరణ...!!**




**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను నవాబ్ పేట్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపిన వివరాల ప్రకారం. నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామంలో ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. టిప్పర్ లారీ డ్రైవర్లను అనుమతి పత్రాలు చూపాలని కోరడంతో లేవని తెలుపడంతో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండంతో మట్టిలోడు ఉన్న రెండు టిప్పర్‌ను నవాబ్ పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం
నవాబ్ పేట్ తహసీల్దార్ జయరాం ముందు హాజరు పర్చడం జరిగిందని చేస్తున్నట్లు ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు.

**విచారణకు పంపాం, జరిమానా వేయలేదు :**
**నవాబ్ పేట్ తహసీల్దార్ జయరాం**

అక్రమంగా మట్టిని టిప్పర్లల్లో తరలిస్తున్న లారీలను పట్టుకొని పోలీసులు తహసీల్దార్ ముందు డ్రైవర్లను హాజరు పరిచిన



విషయం తెలిసిందే ఇట్టి విషయంలో తహసీల్దార్ జయరాం వివరణ కోరగా అక్రమంగా మట్టి తరలిస్తున్న భూమి ప్రభుత్వ భూమి అవునో కాదో రెవిన్యూ ఇన్స్ స్పెక్టర్ ని విచారణకు పంపించడం జరిగిందని ఇప్పటివరకు పట్టుకున్న టిప్పర్లకు ఎలాంటి జరిమానా విధించలేదని చెప్పుకొచ్చారు.

## నంగునూర్ మండల బిజెపి ముఖ్య కార్యకర్తల
# సమావేశాన్ని విజయవంతం చేయగలరు

**వాసరి యదమల్లు, బిజెపి జిల్లా అధికార ప్రతినిది**

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్27:**
గురువారం సాయంత్రం నంగునూరు మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విచ్చేస్తున్న సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పదాధికారులు అయా గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు నాయకులు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని మనవి మెదక్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావుని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కష్టపడి అఖండ విజయాన్ని అందించేందుకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి పబ్బం గడుపుతుందని



ప్రలలు గమనించల్సాన్నరు.

మెదక్ ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు మెదక్ పార్లమెంటు పరిధిలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు ముఖ్య కార్యక్తల కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధితో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని బీజేపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ఉద్యమ నాయకులు స్థానికంగా కార్యకర్తలకు వెన్ను దన్నుగా ఉంటు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి లోబడి పని చేస్తున్న మన ఉమ్మడి మెదక్ జిల్లా ముద్దు బిడ్డ మధవనేని రఘునందన్ రావు కి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందున పార్టీ అధిష్టానానికి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు నరేంద్ర మోడీ చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఓటు ను అడుగుతామని తెలిపారు

## మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని
# అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

**బీఆర్ఎస్ నాయకులు పర్శరాములు గౌడ్ వేణుగోపాల్ చారి**

**ఉమ్మడి మెదక్ జిల్లాతో వెంకట్రామిరెడ్డిది విడదీయరాని అనుబంధం**

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్27:**
వెంకట్రామిరెడ్డి గతంలో మన సిద్దిపేట కలెక్టర్గా పని చేసినప్పుడు ఆనాటి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాలువలు చెక్ డ్యాములు ప్రాజెక్టుల విషయాలలో ఎంతో గాని చొరవ తీసుకొని ఈ ప్రాంతం సస్యసమలంకు తను కూడా కృషి అందించిన వ్యక్తి అలాంటి వ్యక్తిని మనం ఎంపీ గా గెలిపిస్తే రానున్న రోజుల్లో మనకు ఇంకా మేలు చేస్తాడు కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారాన్ని ఇంటింటికి తీసుకెళ్లి గులాబీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం పని చేయాలని కోరారు ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నాయకులు కార్యకర్తలు గులాబీ జెండా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు కొంతమంది చిన్న చిన్న ప్రలోభాలకు లొంగుతున్నందున మన కార్యకర్తలు అలాంటి నాయకులపై తగు జాగ్రత్తలు తీసుకుంటూ గులాబీ జెండా రెపరెపలాడే విధంగా పనిచేయాలని కోరారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు బుదవారం నంగునూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 29న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయలని జిల్లా ప్రజలకు సుపరిచితుడు ఉన్నత విద్యా వంతుడైన వెంకట్రాంరెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు గతంలో మాదిరిగానే మెదక్ పార్లమెంట్ చేశారు విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంతో పాటుగాఎమ్మెల్యే హరీష్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై



స్థానంపై ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వందరోజుల కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన పై ప్రజల్లో చర్చ మొద లైందన్నారు కాంగ్రెస్ సర్కార్ ఆరోపణతోనే కాలం వెళ్లదీస్తుందని ఎద్దేవా విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సమన్వయ కర్త తప్పేట పర్షరాములు నాయకులు తాటికోండ రాజు జక్కుల సాయి తదితరులున్నారు.

# గాడి తప్పిన జహీరాబాద్ పురపాలక వ్యవస్థ

**వార్డులలో ఎక్కడేసిన గొంగడి అక్కడే.**

**వీధి దీపాలు పాడై నెలలు గడిచిన మరమ్మత్తు చేయడంలో విఫలం.**

**అసిస్మెంట్ (ఇంటి నెంబరు మంజూరు), మోటేషన్ (పేరు మార్పిడి )కోసం మండుటెండల్లో నెలల తరబడి ప్రజల పడిగాపులు**

**ముడుపులు ముడతే గాని కానీ ముందుకు సాగని ఫైళ్ళు**

**మంత్రి సమీక్షించిన ఫలితం శూన్యం.**

**మండిపడ్డ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్**






**జహీరాబాద్, 27 మార్చి వెలుతురు:**
గొప్పలు బారెడు పనులు మాత్రం మూరెడు అన్న పరిస్థితి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘంలో ఏర్పడింది. జహీరాబాద్ పురపాలక పరిధిలోని పాత 24 వార్డులు మున్సిపాల్టీలో విలీనమైన గ్రామాలతో కలిపి 37 వార్డులలో గత కొన్ని నెలల నుంచి పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఏర్పాటు ప్రజా సమస్యలు తీర్చడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని స్థానిక మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ మండిపడ్డారు. స్థానిక మున్సిపల్ అధికారులు చేసే నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా నిలిచిపోతుందని అన్నారు. నూతనంగా మున్సిపల్ లో విలీనమైన గ్రామాలలో ఇంటి అసెస్మెంట్ నెంబర్ల కోసం దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలు నెలల తరబడి మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. కేవలం చేతులు తడుపుతే గాని జహీరాబాద్ మున్సిపాలిటీలో పనులు కావడం లేదని అన్నారు. స్థానిక వార్డులలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు పాడైపోయిన కనీసం ఇప్పుడు వాటిని మార్చే సిబ్బంది కూడా కరువయ్యారని గత మాసంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అయినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు. జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వందల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణాలు, జాతీయ రహదారిపై పలు వాణిజ్య కేంద్రాలకు సంబంధించిన నిర్మాణాలు ఏర్పడ్డాయి. నిర్మాణాలు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణాలకు ఆస్తిపన్నును కేటాయించి వసూలు చేయడం లేదు, అధికారుల ఉదాసీనేత వలన మున్సిపాలిటీకి కోట్ల రూపాయలలో వచ్చే ఆదాయం కోల్పోవలసి వస్తుంది ఇప్పటికైనా జిల్లా ఇంచార్జ్ మంత్రి , జిల్లా కలెక్టర్ జహీరాబాద్ పురపాలక సంఘంపై శ్రద్ధ వహించి పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే ప్రజలకు ఇబ్బంది కల్పించకుండా వారి పనులను త్వరగా పూర్తి చేయాలని పట్టణంలో మరియు విలీన గ్రామాల్లో కూడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చూడాలని సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ డిమాండ్ చేశారు.

## హరీశ్ రావు పీఏ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాజేశారనేది పూర్తిగా అవాస్తవం

**నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు**

**అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్, తాత్కాలిక ఉద్యోగి మాత్రమే**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్**



**జహీరాబాద్, 27, మార్చి వెలుతురు :**
మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిందు అనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కాన్సిలర్ నామా రవి కిరణ్ ఖండించారు. ఈ సందర్భంగా వారు దాని సంబంధించి పూర్తి వివరాలు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం..... నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదని, అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్ గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పనిచేసే వారని తెలిపారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు లేఖ నం. 2290 తేదీ 05-12-2023 ఆదేశాల ప్రకారం, మాజీ మంత్రి హరీష్ రావు ఆఫీసు మరుసటి రోజు 06-12-2023 రోజున మూసివేసి, సిబ్బందిని పంపియ్యడం జరిగిందని తెలిపారు. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయంకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చిందని, దీనిపై వెంటనే హరీష్ రావు కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై 17-12-2023 నాడు, నార్సింగి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసి అతని పై చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు.

కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని, ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతున్నదని తెలిపారు. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరమని, ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మాజీ మంత్రి హరీష్ రావు కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయం పడిందని, ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నామని నామ రవి కిరణ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రకృతిని అడ్డుపెట్టి రాజకీయం చేయడం సిగ్గుచేటు

**కరువుకు కాంగ్రెస్ కారణం కాదు**

**రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది బిఆర్ఎస్ పార్టీనే**

**వడగండ్ల వాన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక**

**ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతాంగాన్ని ఆదుకుంటాం**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**




**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్27:**
ప్రకృతిని అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ కరువు రాజకీయం చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరువు రావడానికి కాంగ్రెస్ పార్టీ కారణమని బిఆర్ఎస్ నేతలు విమర్శించడం దారుణం అన్నారు. కరువును కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. అధికారంలోకి వచ్చిన లోని ఆరోగ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు జమ చేయడానికి ఇంత సమయం పట్టేదో ఆలోచించాలి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల పాలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పాలించిన పది సంవత్సరాలు కాలంలో 7 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వాన నష్టాన్ని అధికారుల అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఎన్ని సమస్యలు ఎదురైనా రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కేంద్రానికి రాష్ట్రం పన్నులు చెల్లిస్తోందని కచ్చితంగా అమృత్‌లో నిధుల వాటా తీసుకుంటామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలు గెలిచేలా కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మిరెడ్డి నాయకులు గంప మహేందర్ కలీముద్దీన్ బొమ్మల యాదగిరి శివప్ప కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

**గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం**




**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటిస్తూ బీసీలకు పెద్దపీట వేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన,సంస్థాన్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం. వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వందరోజుల పాలనలో రైతులకు కష్టాలు మొదలయ్యాయని రైతులు బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎండిపోయిన పంటలు, కరెంటు కోతల ఫలితంగా రైతులు అరిగోస తీస్తున్నారని అన్నారు. కెసిఆర్ 10 ఏళ్ల కాలంలో రైతులకు ఏనాడు ఆపద రానివ్వలేదన్నారు. అదేవిధంగా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. సమిష్టిగా, సమన్వయంతో కార్యకర్తలు అంతా పనిచేసి పార్టీ అభ్యర్థులకు గెలుపుకొరుకు శ్రమించాలని తెలిపారు.

## ఘనంగా తాజా మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ పెంటయ్య యాదవ్ కూతురు వివాహం

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**వెలుతురు న్యూస్, యాదాద్రి జిల్లా:**
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ పెంటయ్య యాదవ్ కూతురి వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో



జరిగింది. ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ, గాదె పారిజాత, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, కునూరు ముత్తయ్య, బండ రంగారెడ్డి, ఆవుల శ్రీధర్, ఉడతల శీను, మోటె నరేందర్, కళ్లెం స్వామి, జడల శాంతి, కొండగడప చింటూ, పావిరాల నరసింహ, కర్రే శీను, ఐలయ్య, రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కంటితడి పెట్టిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి

**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్27:**
సిద్దిపేట ప్రతి నిధి తనకు కనీసం సీటు ఇవ్వకుండా అవమానించారని సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కంటతడి పెట్టారు వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్





పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారుఅయితే ప్రెస్ మీట్ సమయంలో చాలా మంది కాంగ్రెస్ నాయకులు వేదిక పై కూర్చున్నారు కానీ జిలా కాంగ్రెస్ ప్రెస్ మీట్ సమయంలో చాలా మంది కాంగ్రెస్ నాయకులు వేదిక పై కూర్చున్నారు కానీ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ కి కుర్చీ వేయలేదు దీంతో ప్రెస్ మీట్ అనంతరం ముద్దం లక్ష్మీ భాధపడుతూ కంటతడి పెట్టారు.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
**భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ దన్నారం నరహరి సంధ్యారాణి దంపతుల కుమారుడు చి. వంశీ, శాన్వీకల వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్రీ బోసుపల్లి ప్రతాప్ గారు బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్,ప్రకాష్ రావు, గోపగళ్ల కృపాకర్ తదితరులు.**





# డ్రైనేజీ మురుగునీరు సమస్యను త్వరగా పరిష్కరించాలి

హైదరాబాద్ వెలుతురు మార్చి 28:
కింగ్ కోటి హాస్పిటల్ యదురుగా గాథ రెండు నెలలుగా డ్రైనేజీ మురుగు నీరు పొంగిపొర్లుతున్న సమస్య ను అసెంబ్లీ లో మన ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు చెప్పారు, అలాగే డ్రైనేజీ మురుగు కొత్త లైన్ మంజూరీ చేయించారు కానీ ట్రాఫిక్ పోలీస్ వాలు వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వల్కి పర్మిషన్ ఏవక పోవడంతో పని ఆగి పోవడం జరిగింది, మన హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



గారు మరియు గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్ గారు ట్రాఫిక్ acp సంపత్ కుమార్ గారిని కలిసి ఈ ఒక సమస్యను వారి దృష్టి కి చూపించడం జరిగింది, ట్రాఫిక్ కే యలాంటి ఏభంది కలగా కుండ పని చేయొచ్చు అనే చేపారు, ఇక రేపటి నుంచి ఈ ఒక డ్రైనేజీ మురుగు కొత్త లైన్ వర్క్ రేపాటి నుంచి ప్రారంభం చీయాలి అనే వాటర్ వర్క్స్ మేనేజర్ మహేందర్ రెడ్డికి చేపడం జరిగింది, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జి.రామన్ గౌడ్ గారు, మరియూ బీజేపీ నాయకుడు ఓం ప్రకాష్ గారు , మహేష్, మన్సూర్, సోహైల్, సబీర్, అఖిల్, అభిషేక్, జగదీష్, పలుగొనారు.

# ఎమ్మెల్యే పల్లాను ఘనంగా సన్మానించిన కడవేరుగు గ్రామమహిళలు

చేర్యాల వెలుతురు మార్చి 27:
చేర్యాల మండలంలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా నాగపూరి పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో కడవేరుగు గ్రామమహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అయినా తరువాత మొదటి సారి విచ్చేసిన




సందర్భంగా గ్రామ మహిళాలు ఎమ్మెల్యే పల్లాను ఘనంగా శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కడవేరుగు ఎంపీటీసీ గదరాజ్ యాదగిరి (ఎంపీటీసీ ల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి), మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, గ్రామ పెద్దలు, జి. లింగం. ఈ. రాములు, కొమ్ముల యాదగిరి, ఇ.బాలనర్సయ్య, ఇ.ఆనందం తదితరులు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మర్రిగూడ వెలుతురు మార్చి 27:
మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం రోజున మర్రిగూడ మండల ఇందుర్తి గ్రామానికి చెందిన కుంభం సురేందర్ రెడ్డి హైమావతిల కూతురు దివ్య రెడ్డి రోహన్



రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నామపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్ మర్రిగూడ మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య మరిగూడ మాజీ సర్పంచ్ మాసా శేఖర్ మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఫ్లోరోసిస్ విముక్తి పోరాడు సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ మహేశ్వర వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసులు నాగబండి మురళి నాగబండి నాగబండి మాధవులు నరసింహా తదితరులు పాల్గొన్నారు



రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 27:
మేకల రామిరెడ్డి మనుమారాలు వి ఎం ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన (తిప్పాయిగూడా )వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేద్దాం..

## ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం

**కార్మికుల చట్టాలు తెచ్చింది కాంగ్రెస్...!**
**కార్మికుల జీవితాలకు వెలుగులు నింపింది కాంగ్రెస్..!**
**కార్మికులకు రక్షణ కల్పించింది కాంగ్రెస్...!**
**నేడు మన పిల్లల రెసిడెన్సీయల్ చదువులు ప్రసాదించింది.... కాంగ్రెస్**

హైదరాబాద్ వెలుతురు మార్చి 27:
బుధవారం ఐఎన్టియుసి రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం మాట్లాడుతూ..

జరుగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపించుకొవాలని, రాహుల్ గాంధీనీ ప్రధానిని చేయడానికి రాష్ట్రంలోని ఐఎన్టియుసి నాయకులు, జిల్లా అధ్యక్షులు, కార్మికులు అందరూ ఐఎన్టియుసినీ బలోపేతం చేసి, పార్టీని కార్యకర్తలను అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా కార్మికుల చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారి జీవితాలను నిలబెట్టి వెలుగులు నింపింది కాంగ్రెస్ అని కార్మికులకు రక్షణ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని నేడు మన పిల్లల రెసిడెన్సీయల్ చదువులను ప్రసాధించింది కాంగ్రెస్ అని కావున కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ దశబ్దాల పాలనలో కార్మిక రంగం ఎంతో అభివృద్ధి చెందినదని ఇండస్ట్రీయల్ విధానాలను సరియైన విధానంలో ముందుకు



నడిపించటంలో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషించిందని అన్నారు. కావున జిల్లా అధ్యక్షులు మరియు ఐ ఎన్ టి యు సి సభ్యులు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర మాజీ అద్యక్షులు ఎల్కచేను సాయిబాబా, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ,రాష్ట్ర మహిళాధ్యక్షురాలు శరణ్యారెడ్డి , ఉపాధ్యక్షులు కే.బోరింగ్ శ్రీనివాసులు ,జిల్లా అధ్యక్షులు.. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నర్మదారెడ్డి , నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన సైదులు , నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ , రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి , సూర్య పేట జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ , కరీంనగర్ జిల్లా ఇంచార్జి కృష్ణ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు







# రిజిస్ట్రేషన్ కానీ పాలీ క్లినిక్‌లు మరియు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారులు

వెలుతురు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 27:
తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫార్సుల ఆధారంగా, బుధవారం రోజున 27-03-2024న, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,డాక్టర్ టి. రఘునాథస్వామి మరియు కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. నారాయణరావు వారి బృందంతో కలసి నమోదుకాని పాలీ క్లినిక్‌లు మరియు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,

- M/s శ్రీ మణికంఠ హెల్త్ కేర్ & పాలీ క్లినిక్, ఉప్పల్
- M/s శ్రీ రాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, చిలకనగర్

తనిఖీల్లో భాగంగా క్లినీలల్లో దొరికిన వైద్య పరికరాల ఆధారంగా (సర్జికల్ కుట్టు సూదులు, సర్జికల్ కత్తెరలు,



అన్ని పరిమాణాల మెడికల్ కట్టింగ్ షియర్స్, ENT ప్రొసీడ్యూరల్ మెటీరియల్స్, ఎపిడ్యూరల్ స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు, బి-టైప్ (10 లీటర్లు) ఆక్సిజన్ సిలిండర్, సర్జికల్ పిన్స్ డిస్టాప్లర్ వంటివి) ఆధారంగా ఇది రుజువైంది.

యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు మరియు సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆసుపత్రిని నడుపుతోంది, ఇది ప్రజలకు మరియు ముఖ్యంగా అమాయక ప్రజలకు నష్టం కలిగిస్తుంది అని తెలిపారు, ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా చిన్న శస్త్రచికిత్సలు నిర్వ




హిస్తున్నాయి, అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని కూడా గమనించారు. దీంతో డీఎంహెచ్ఓ, బృందం పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పై క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నిబంధనలు ఉల్లంఘించిన ఏ



ఆసుపత్రిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే సరిఅయిన దస్తావేజులు లేని M/s మహాలక్ష్మి క్లినిక్,







చిలకనగర్ క్లినిక్ తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్స్ & రెగ్యులేషన్) యాక్ట్ 2010 (కేంద్ర చట్టం No 23 of 2010) & రూల్స్ 2022 నోటీసు జారీ చేయబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య లత, వైద్యాధికారి, పీహెచ్‌సీ ఉప్పల్, అంజన్న డెమో, శ్రీ బి ప్రకాష్ MPHS(m), శ్రీ పి శ్రీనివాస్, MPHA(m) తనిఖీలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా...

## ఝరాసంగం మండలంలో బీజేపిలో ఊపందుకున్న చేరికలు

**బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన 200 బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు**

జహీరాబాద్, 27 మార్చి వెలుతురు :
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామంలో మాజీ సీ డీ సీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఆధ్వర్యంలో 25 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు, ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఎంపీ వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఝరాసంగం మండలానికి నిమ్జ్ వచ్చిందని, ఝరాసంగం మండలంలో నిమ్జ్ వల్ల ప్రజలు భూములు కోల్పోయినారని విచారం వ్యక్తం చేశారు.





రాబోయే రోజుల్లో నిమ్జ్ బాధితుల కు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరోసారి ఈ నియోజకవర్గం ను మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. కేంద్రంలో మోడీ మరోసారి ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనితా పాటిల్, మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బక్కయ్య గుప్త, శ్రీనివాస్ గుప్త, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమః




గణపతి





సుబ్రమణ్యస్వామి



నమో పార్వతి పతయే నమః



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగినః కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమః ॥

# శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన

ఫాల్గుణ మాస బహుళ సప్తమి

తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

## కార్యక్రమములు

**01.04.2024** సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

**02.04.2024** ఉ ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహవాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్థ ప్రసాదాల వితరణ.

**03.04.2024** ఉ ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం ॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్థ ప్రసాదాల వితరణ.

**04.04.2024** ఉ ॥ 6.00 గం॥లకు ప్రాతః కాల పూజలు , ఉ ॥ 7.47 ని ॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మాణ ఆశీర్వచనము.

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.

**ముఖ్యగమనిక :**
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

లోకాః సమస్తా సుఖినో భవన్తు

ఆహ్వానించువారు.

**శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**
తుర్కయాంజాల్ 'X' రోడ్.



# ఎవరు గురువు? ఏది చదువు?

**విద్యార్థికి ఈ సమాజం అంతా గురువే. తెలియని విషయాలు చెప్పేవారందరూ గురువులే. చేపలు పట్టే వ్యక్తి కూడా ఏకాగ్రత విషయంలో గురువే అని వివరిస్తుంది మహాభాగవతంలోని అవధూత ఉపాఖ్యానం. సమాజం నుంచి సమగ్రమైన విజ్ఞానం లభిస్తుంది. మనసు వికసిస్తుంది. తుదిగా ఆ సమాజంపై గౌరవం ఏర్పడుతుంది.**

గమ్యం తెలియని జీవన గమనానికి దారి చూపే దీపం చదువు. విద్యార్థి జీవితం సజావుగా సాగేందుకు ఆ దీపాన్ని భద్రంగా పట్టుకొని ఉండే జ్ఞానాధారం గురువు. విద్యార్జన మహాయాగం వంటిది. దానిని నిర్వహించే బ్రహ్మ గురువు. ఆయన అనుగ్రహం విద్యార్థిని జ్ఞానవంతుడిని చేస్తుంది. విద్యార్థి చదువు గురువుతో ఉండే అనుబంధం మీద ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల సంబంధం గురించి, సమాజహితాన్ని కోరే చదువు గురించి మన సనాతన ధర్మం ఏం చెప్పిందంటే..

తమ చిన్నారికి మూడో యేడు వచ్చిందో లేదో తల్లిదండ్రులకు ఆరాటం. ఎప్పుడెప్పుడు అక్షరస్వీకారం చేయిస్తామో.. ఎప్పుడెప్పుడు బడికి పంపిస్తామో అని. మన సంప్రదాయంలో పిల్లలను బడిలో వేయడం కూడా ఒక సంబరమే. పప్పు బెల్లాలు, పలకాబలపాలు తోటి పిల్లలకు పంచిపెట్టి.. తమ పిల్లలతో ఓనమాలు దిద్దిస్తారు. ఆనందంగా మొదలయ్యే విద్యార్థి జీవితం ఓ మధురానుభూతి. చదువంటే ఓ సంతోషం, ఓ ఆనందం. బడికి పోవాలనే ఒకటే ఆరాటం. ఎలాంటి ఒత్తిడి లేకుండా, హాయిగా చదువుకోవడం తొలినాళ్ల నుంచి మన విద్యా వ్యవస్థలో కనిపిస్తుంది. అప్పుడే పునాది గట్టిగా ఉంటుంది. దానిపై భవిష్యత్ బంగారుమేడ గట్టిగా నిలవగలుగుతుంది.

### మనిద్దరం కలిసి..

విద్యార్థి జీవితం గురువుపైనే ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల బంధం ఎంత బలంగా ఉంటే.. ఆ విద్యార్థి భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుంది. సనాతన విద్యావిధానం గురుశిష్యుల సంబంధాన్ని చాలా సందర్భాల్లో స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన సారాంశం కేనోపనిషత్తు శాంతి మంత్రంలో కనిపిస్తుంది.

**"ఓం సహనావవతు, సహనౌభునక్తు..**
**సహవీర్యం కరవావహై**
**తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై**
**ఓం శాంతిః శాంతిః శాంతిః"**

ఈ శాంతి మంత్రం విద్యావిధానానికి ఓ దిక్సూచి లాంటిది. దీనిలో ఉన్న గురుశిష్య సంబంధ అంశాలను పరిశీలిస్తే మన సంప్రదాయం వారి బంధానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో తెలుస్తుంది. శిష్యుడిని గురువు ఎంత ప్రేమగా చూసుకోవాలో అర్థమవుతుంది. "ఓ శిష్యుడా! మనమిద్దరినీ భగవంతుడు రక్షిస్తూ, పోషిస్తూ ఉండాలి. మనమిద్దరం శక్తిమంతులమై శ్రమిస్తూ ఉండాలి. మన అధ్యయనం తేజోవంతంగా ఉండాలి. మనిద్దరం నిరంతరం ద్వేషం లేకుండా ఉందాం" ఇది కేనోపనిషత్తులోని శాంతిమంత్ర ప్రసాదం. గురుశిష్య సంబంధం గురించి విద్యార్థికి ప్రతి గురువూ తెలియజేయాలి. అప్పుడు ఆ విద్యార్థికి గురువు ప్రాణసమానుడు అవుతాడు.

**వినయమే విద్యార్జనకు తొలిమెట్టు. గురువు కూర్చునే ఆసనం, ఆయన వినియోగించే వస్తువులను కూడా సాక్షాత్తు గురువే అనే భావనతో ఉండేవారు అప్పటి విద్యార్థులు. పాఠం ముగించుకొని గురువు వెళ్లాక.. ఆయన వినియోగించిన ఆసనాన్ని తాకడానికి సాహసించేవారు కాదు. గురువుపై అంతటి భక్తిప్రపత్తులుండేవి.**

### అందరికీ చదువు

విద్య అందరికీ అవసరమే. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. పురాణాల కాలంలోనూ ఇదే కనిపిస్తుంది. మనుషులు, దేవతలే కాదు.. చదువు ఎంత గొప్పదో అసురుల్లోనూ నాటుకుపోయింది. ఈ విషయాన్ని పోతన మహాభాగవతం ఏడో స్కందంలోని 130, 132 పద్యాల సారాంశం మనకు విశదీకరిస్తుంది. హిరణ్యకశిపుడు రాక్షసరాజు. ఆయన కుమారుడు ప్రహ్లాదుడు. ఓ రోజు చిన్నారి ప్రహ్లాదుడిని చెంతకు పిలిచిన హిరణ్యకశిపుడు లాలనగా..

**చదువని వాడజ్ఞుండగు,**
**జదివిన సదసద్వివేక చతురత గలుగుం**
**జదువగ వలయును జనులకు, జదివించెద**
**నార్యులొద్ద జదువుము తండ్రీ!'**

అని అన్నాడు. "జీవితానికి చదువు చాలా ముఖ్యం, చదువుకోని వాడు అజ్ఞానిగా ఉంటాడు.. వాడు పశువుతో సమానం. చదువుకుంటే తెలివితేటలు బాగా వస్తాయి. చదువనేది మంచి ఏమిటి? చెడు ఏమిటి? అనే వివేకాన్ని కలిగిస్తుంది. అందుకే పుట్టిన ప్రతివాడూ చదువుకోవాలి. నిన్ను మంచి గురువుల దగ్గర చదివిస్తాను" అని ఆ పద్య భావం. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య ప్రాధాన్యం తెలియజేయాలి. తగిన విధంగా ప్రోత్సహించాలి. విద్యపై ఆసక్తి కలిగించే విషయాలు చెప్పాలి. అప్పుడు పిల్లలకూ బడిపై మమకారం పెరుగుతుంది. చదువుపై ఆసక్తి కలుగుతుంది.

### సంస్కరించే విద్య..

ఇప్పుడు చదువంటే.. మార్కులు. ఉత్తీర్ణత శాతం. పోటాపోటీ పరుగు. తల్లిదండ్రులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. బాగా చదవాలంటూ పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లి తమ పిల్లాడికి మార్కుల గురించి అడుగుతున్నారే కానీ, ఎలాంటి విద్య బోధిస్తున్నారో, ఏం నేర్పించాలో సూచించడం లేదు. కానీ, తల్లిదండ్రులు పిల్లవాడిని బడికి పంపినప్పుడు ఎలా వ్యవహరించారో హిరణ్యకశిపుడి ద్వారా మనకు తెలియజేశారు పోతన. ప్రహ్లాదుడిని గురువులకు అప్పగిస్తూ హిరణ్యకశిపుడు.. "ఓ గురువులారా! మా పిల్లవాడు ఇప్పటిదాకా జీవితానికి సంబంధించిన జ్ఞానం లేకుండా ఉన్నాడు. నేను మా అబ్బాయి పైకి రావాలని అనుకుంటున్నాను. దయచేసి మా పిల్లవాడికి చదువు చెప్పి గ్రంథాలు చదివించండి. నీతిశాస్త్రం నేర్పించి సంస్కరించి మమ్మల్ని రక్షించండి" అని విన్నవించుకున్నాడు. ఇందులో తన కుమారుడికి నైతిక విలువలున్న విద్య నేర్పించండని కోరడం కనిపిస్తుంది. విద్యకు ముందు కావాల్సింది నైతికత. మన సంప్రదాయం నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ తరం తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఉన్నత విద్యతో పాటు, ఉన్నత విలువలు రావాలని ఆకాంక్షించాలి. మన విద్యావిధానంలో ప్రతి అంశానికీ నైతిక విలువలు జోడించి చెప్పడం సాధ్యమేనని విద్యావేత్తలు చెబుతున్నారు. ఫలితంగా పిల్లలకు విజ్ఞానంతో పాటు నైతికత అబ్బుతుంది. నీతిగా మెలగాలన్న స్ఫురణ కలుగుతుంది.

### విలువలకు కట్టుబడి

గురువు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి. నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి. విరాటరాజు కొలువులో బృహన్నలగా ఉన్న అర్జునుడు రాకుమారి ఉత్తరకు నాట్యం నేర్పించేవాడు. ఉత్తర అపురూప సౌందర్యరాశి. అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత ఉత్తరను వివాహం చేసుకోవాల్సిందిగా అర్జునుడిని కోరుతాడు విరాటరాజు. అప్పుడు అర్జునుడు 'గురువుగా ధర్మం తప్పడం మంచిది కాదని, ఉత్తరను తన కుమారుడు అభిమన్యుడికిచ్చి వివాహం చేస్తాన'ని విరాటరాజుకు వివరించి చెబుతాడు.

## విద్యార్థుల ప్రవర్తన

పాఠశాల ఒక సామాజిక దేవాలయం. అక్కడ అందరూ సమానం. పేద, ధనిక భేదాలు ఉండకూడదు. పురాణాల కాలం నుంచి మన విద్యావ్యవస్థలో ఇది కనిపిస్తుంది. దశరథ మహారాజు కుమారులైన రామలక్ష్మణభరతశత్రుఘ్నులు వసిష్ఠుడి దగ్గర, బలరామకృష్ణులు సాందీపని ముని దగ్గర ధనవంతుల పిల్లల్లా విద్యనభ్యసించలేదు. నిరాడంబరంగా, సామాన్యుల్లాగే చదువుకున్నారు. సామాజిక, రాజనీతి విషయాలలో శ్రీరామచంద్రుడు ఈనాటికీ ఆదర్శమూర్తిగా భావించడానికి కారణం గురువు దగ్గర వినయంగా విద్యనభ్యసించడమే. శ్రీకృష్ణుడు నిరుపేద అయిన కుచేలుడితో స్నేహం చేశాడు. వారి మైత్రి గురుకులం వరకే పరిమితం కాలేదు. కృష్ణుడు ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగాక కూడా కుచేలుడిని ఆదరించాడు. తన సరసన కూర్చోబెట్టుకొని, గౌరవించేంతటి సంస్కారం ఆనాటి విద్యావిధానం నేర్పినదే.

## ఏదైనా.. విజ్ఞాన గని

ప్రతి మనిషి చదువుకోవాలి. చదువుకుంటేనే మంచి మనుగడ. పరిణామ క్రమంలో విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. పురాణకాలంలో గురుకులాల్లో చదువుకునేవారు. బౌద్ధమత రోజుల్లో అది ఆరామాలకు చేరుకుంది. తర్వాత అనేక సంస్కరణలకు నోచుకుంది, అనేక విధానాలు అలవర్చుకుంది. ఒకనాడు గురుకులం.. ఇంకోనాడు ఆరామం.. ఇప్పుడు పాఠశాల.. ఏదైనా విజ్ఞానాన్ని ప్రసాదించే ఆలయమే. అక్కడ గురువే దైవం. అక్కడికి వచ్చే శిష్యుడు పరమభక్తుడు. ఆ భక్తుడిని పరిపూర్ణంగా అనుగ్రహించాల్సింది గురుదేవుడే. ఒత్తిడి లేని చదువును అనుగ్రహించి.. విజ్ఞానాన్ని కటాక్షించి.. వారి జీవిత మార్గానికి వెలుగు ప్రసాదించాలి.

# సత్కార్యాలతోనే సాఫల్యం!

అందమైన ఇల్లు, అనుకూలవతి అయిన భార్య, రత్నాల్లాంటి బిడ్డలు, కావాల్సినంత సంపద, విలాసవంతమైన జీవితం ఇన్ని ఉన్నా.. చాలా మందికి సంతృప్తి ఉండదు. సంపద అనేది పాక్షికమైన ఆనందాన్ని ఇస్తుందే కానీ, పరిపూర్ణమైన సంతోషానికి సోపానం కాదని గుర్తించాలి. మరి మంచి జీవితం, శాంతి, సంతోషం, సంతృప్తి ఇవన్నీ ఎలా లభిస్తాయి? ఇదే ప్రశ్నను ఒక శిష్యుడు ప్రవక్త (స)ను అడిగాడు. అప్పుడాయన 'అల్లాహ్‌ను బాగా స్మరించు, అనాథలను ఆదరించు, పేదలకు శక్తిమేర సాయం చెయ్యి'



అని ఉపదేశించారు. కానీ, నాలుగురాళ్ల సమకూరగానే మనుషుల్లో అహం పెరిగిపోతోంది. దైవాన్ని స్మరించడం మరచిపోతున్నాడు. పేదలను ఈసడించుకుంటున్నాడు. ఇలాంటి భావనలు ఉన్నంత కాలం సంతోషం దరి చేరదు. ప్రవక్త(స) చెప్పినట్లు.. సత్కార్యాల్లోనే సంతృప్తి ఉంది. ధర్మ బద్ధమైన సంపాదన, ధర్మ సమ్మతమైన ఖర్చు, మంచి పనుల కోసం వెచ్చించే సమయం.. ఇవన్నీ సంతోషానికి హేతువులు అవుతాయి. మనసుకు శాంతిని చేకూరుస్తాయి. ఇహపర సాఫల్యాన్ని అందిస్తాయి.

# మనసు జయించిన మహావీరుడు

జిన అనే పదం నుంచి ఆవిర్భవించింది జైనం. ఆ పదానికి జయించినవాడు అని అర్థం. బంధనాలు, కోరికలు, మానసిక వికారాలను జయించి (జినులై) ఉంటే కైవల్యం సాధ్యమనేది జైన మత నినాదం. దీనికోసం జనులు నిర్గ్రంథులు కావాలని వీరి ప్రధాన బోధ. అంటే భవబంధాల నుంచి విముక్తి పొందిన వారని అర్థం.

**స్థాపన:** జైన మత స్థాపకుడు వృషభనాథుడు. ఇతడు మొదటి తీర్థంకరుడు. జీవ ప్రవాహాన్ని దాటడానికి వారధి నిర్మించిన వారిని తీర్థంకరులు అంటారు. వీరు మొత్తం 24 మంది. వీరిలో చివరి ముగ్గురూ ఈ సిద్ధాంతం అభివృద్ధికి కృషి చేశారు. వారు నేమి, పార్శ్వనాథుడు, వర్ధమాన మహావీరుడు. ప్రాచీన జైన సిద్ధాంతాన్ని పూర్తి స్థాయిలో మతంగా రూపుదిద్ది ప్రచారం చేసిన వాడు వర్ధమాన మహావీరుడు. అందుకే ఆ మతం ఆయన పేరుతోనే ప్రచారం లోకి వచ్చింది.



ఇతని అసలు పేరు వర్ధమానుడు. తండ్రి సిద్ధార్థుడు. తల్లి త్రిశల. వైశాలీ నగరం దగ్గరలోని కుంద అనే గ్రామంలో జన్మించాడు. భార్య యశోద. నలందని దర్శించినపుడు గోశాల ముష్కర పుత్రుడు అనే సన్యాసితో పరిచయమైంది. ఆయన బోధనల ప్రభావంతో 30వ ఏట సన్యాసాన్ని స్వీకరించాడు. కొన్నాళ్లకు వస్త్రాలను కూడా విడిచి దిగంబరుడై ఆ స్థితిలోనే జృంభక పర్వత సానువుల్లో రుజుపాలిక నదీ తీరంలో మద్ది వృక్షం కింద తపస్సు ప్రారంభించాడు. అంచెలంచెలుగా తపస్సును కఠినతరం చేస్తూ 43వ ఏట జ్ఞానోదయం పొందాడు. అన్నిటినీ జయించినవాడు కాబట్టి జినుడు అని, కోరికలతో పోరాడి గెలిచినవాడు కాబట్టి మహావీరుడు అని పిలుస్తారు. ఇంకా వీర, వీరప్రభు, అతివీర, సన్మతి, జ్ఞానపుత్ర అనే పేర్లున్నాయి.

జైనానికి ఆయువు పట్టు: జైన మతానికి త్రిరత్నాలు ఆధార భూతమైన సూత్రాలు. అవి సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ జీవనం. మరో అయిదు మార్గదర్శక సూత్రాలున్నాయి. అవి... సత్యం, అహింస, అపరిగ్రహం (ఇతర వస్తువుల కోసం ఆశ పడకపోవడం), అస్తేయం (దొంగతనం చేయకపోవడం), బ్రహ్మచర్యం. వీటన్నిటినీ బోధిస్తూ మహావీరుడు దేశాటనం చేశారు.

**పెద్దపీట:** అహింసా మార్గాన పయనిస్తే సంసారిగా ఉంటూనే కైవల్యం పొందవచ్చనేది వీరి ప్రధాన నినాదం. అందుకే వీరు అహింసకు చాలా ప్రాధాన్యతనిస్తారు. ఎంతగా అంటే... వ్యవసాయం వల్ల భూమిలోని జీవులు హింసకు గురవుతాయని వ్యవసాయం చేయకపోవడం వీరి మార్గగమనానికి పరాకాష్ఠ.

**శాఖలు:** జైనంలో దిగంబర, శ్వేతాంబర అనేవి రెండు ప్రధాన శాఖలు. కొన్ని విషయాల్లో బేధాలున్నా వీరి మౌలిక సూత్రాలు ఒకటే. వీరు నిరీశ్వర వాదులు. వీరి దృష్టిలో సృష్టికర్త లేడు. వేద ప్రామాణ్యాన్ని అంగీకరించరు. ఆత్మ అంటే జీవమని నమ్ముతారు. పర్వతాలు, లోహాల వంటివాటినీ సావర్త జీవులు అంటారు.

**నిర్యాణం:** నేటి పాట్నాను ఆ రోజుల్లో పాటలీపుత్రం అని పిలిచేవారు. అక్కడికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో హస్తిపాలుడు అనే శిష్యుడి ఇంట్లో 73వ ఏట అనారోగ్యంతో మరణించాడు.

# సత్యంతోనే విమోచన

ఒక కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు ఉండేవారు. ఒకాయన ఉన్నతోద్యోగి. మంచి జీతం, మంచి హోదా. మరొకతను చిరుద్యోగి. తక్కువ జీతం. అతనిది పెద్ద కుటుంబం. పైగా ఆర్థిక సమస్యలు. ఇన్ని ఇబ్బందులున్నా.. ఇవేవీ అతని ముఖంలో కనిపించేవి కావు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగికి ఏ సమస్యలూ లేకపోయినా.. అతని ముఖంలో ఎప్పుడూ బాధ, అభద్రత కనిపించేవి. ఆ చిరుద్యోగి ప్రశాంతంగా ఉండటానికి, ఈ పెద్ద ఉద్యోగి ఆలోచనలతో సతమతమవ్వడానికి కారణం రెండు అక్షరాలు. అదే సత్యం.

చిరుద్యోగి ఏనాడూ అబద్ధమాడేవాడు కాదు. నిజం దాచేవాడు కాదు. అందుకే నిరంతరం ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగి ఇంటాబయటా అబద్ధాలు చెప్పేవాడు! అందుకే ఎప్పుడూ అపరాధ భావంతో ఆంతర్మథనం చెందుతూ ఉండేవాడు. ఈ సందర్భంగా క్రీస్తు చెప్పిన ఒక అద్భుతమైన వాక్యాన్ని గుర్తు చేసుకోవచ్చు.

"మీరు సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యం మిమ్మల్ని స్వతంత్రులుగా చేస్తుంది" అంటారు ప్రభువు. సత్యంగా బతికేవారు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. వారికి ఏ ఆందోళనా ఉండదు. వారిలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంటుంది. అలాంటి వారు ఏ హోదాలో ఉన్నా.. ఏ సంపదలూ లేకపోయినా.. లోకం వారికి దాసోహం అవుతుంది. అందుకే 'సత్యమే జయం' అన్నారు



పెద్దలు. అబద్ధం అనేది బతుకును బందీలను చేస్తే.. సత్యవంతమైన జీవితం మనిషికి స్వేచ్ఛ కలిగిస్తుంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరో రాం చరణ్ దంపతులు




సినీ నటుడు రాంచరణ్ దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తన పుట్టినరోజు సంద ర్భంగా రాంచరణ్.. తన కూతురు క్లీంకారా, భార్య ఉపాసన మరికొందరు కుటుంబసభ్యులతో కలిసి సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండ పంలో రాంచరణ్ దంప తులకు పండితులు వేదా శీర్వచనం చేయగా, అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మోక్టైల్ 2 మూవీ నుంచి
# సాంగ్ విడుదల



కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరో డార్లింగ్ కృష్ణ నటించిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి ఎవరితో పయనం సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా నకుల్ అభయాన్కర్ మంచి మ్యూజిక్ అందించాడు. ఎవరితో పయనం అంటూ సాగే ఈ పాటకి గురు చరణ్ లిరిక్స్ అందించగా యోగి సురేష్ అద్భుతంగా పాడారు. డార్లింగ్ కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాలతో బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అదేవిధంగా తను నిర్మాతగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ హీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడ లో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలు గా నిలిచాయి. ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకం పై ఎం వి ఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి.ఆర్ కృష్ణ గారు మాట్లాడుతూ : కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాని వేసవి సెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్ బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటించాడు. అతను దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కి సంబంధించిన పాటను నేడు విడుదల చేసాం. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ ఆక్టివిటీస్ తో గ్రాండ్ గా మీ ముందుకు వస్తాం. మంచి సినిమాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఈ సినిమా కూడా అలాగే కంటెంట్ ఉన్న ఒక మంచి సినిమా. కథలో శివరాజ్ కుమార్ గారి వేద సినిమాకి తెలుగు ప్రేక్షకులు హిట్ చేసి చాలా సపోర్ట్ చేశారు. ఇప్పుడు మళ్ళీ ఇ లవ్ మోక్టైల్ 2 సినిమాతో మీ ముందుకు రాబోతున్నాం. ఈ సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# 'గేమ్ ఛేంజర్' సినిమా నుంచి లిరికల్ సాంగ్



మనసుకు నచ్చిన కథానాయిక కియారా అద్వానీని చూసి హీరో రామ్ చరణ్ పాట పాడితే వినటానికి మనసుకి ఉత్సాహంగా ఉంటుంది. మరి దాన్ని సిల్వర్ స్క్రీన్‌పై శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు. రామ్ చరణ్, కియారా ఆటా పాట, తమన్ సంగీతం, శంకర్ మేకింగ్ స్టైల్లో వావ్ అనేలా తెరకెక్కిన ఈ పాటను చూడాలంటే 'గేమ్ ఛేంజర్' సినిమా వచ్చే వరకు ఆగాల్సిందేనంటున్నారు నిర్మాతలు దిల్ రాజు, శిరీష్.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్ అసోసియేషన్‌లో ఈ సినిమాను దిల్ రాజు, శిరీష్ భారీ బడ్జెట్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా 'గేమ్ ఛేంజర్' సినిమా నుంచి 'జరగండి' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. 150 పైన థియేటర్స్‌లో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శించటం విశేషం. మ్యూజిక్ సెన్సేషనల్ ఎస్.ఎస్.తమన్ సంగీత సారథ్యంలోని ఈ పాటను అనంత శ్రీరామ్ రాయగా దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ పాడారు.

'జరగండి' పాట విషయానికి వస్తే.. రామ్ చరణ్, కియార అద్వానీ జంట స్క్రీన్‌పై చూడ ముచ్చటగా ఉంది. ఇక డైరెక్టర్ శంకర్ మేకింగ్‌లో తనదైన భారీతనాన్ని చూపించబోతున్నారని పాటలోని కొన్ని సన్నివేశాలను చూస్తుంటేనే అర్థమవుతుంది. పాటే ఈ రేంజ్‌లో ఉంటే శంకర్.. 'గేమ్ ఛేంజర్' సినిమాను ఏ రేంజ్‌లో

# మార్చి 27నుండి శ్రీను వైట్ల క్రేజీ ప్రాజెక్ట్ గోపీచంద్32




మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చగోపీచంద్32 ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి యొక్క తొలి ప్రొడక్షన్ వెంచర్. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ , సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్‌తో కలిసి పని చేస్తుంది. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా చేరారు. ఈ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ రేపు (మార్చి 27న) ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో, ప్రధాన తారాగణంతో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది.

నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ - "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. విశ్వప్రసాద్ గారికి ధన్యవాదాలు. సినిమా చాలా అద్భుతంగా వస్తోంది. 27 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఈ సినిమాకి ఒక యూనిక్ పాయింట్ వుంది. ఈ సినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్, శ్రీనువైట్ల కాంబోనే సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది" అన్నారు

# "ఇన్స్ పెక్టర్ రిషి" ఒక స్పెషల్ వెబ్ సిరీస్ అవుతుంది

నవీన్ చంద్ర లీడ్ రోల్ లో నటిస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ "ఇన్స్ పెక్టర్ రిషి". సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ దయాల్, మాలినీ జీవరత్నం, కుమార్ వేల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్ సిరీస్ ను రూపొందించారు డైరెక్టర్ నందిని జె.ఎస్. మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్ దేవ్ లాహిరి నిర్మించారు. అమోజాన్ ఒరిజినల్ గా "ఇన్స్ పెక్టర్ రిషి" ఈ నెల 29వ తేదీ నుంచి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఇవాళ హైదరాబాద్ లో వెబ్ సిరీస్ టీమ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... నటుడు శ్రీ కృష్ణ దయాల్ మాట్లాడుతూ - "ఇన్స్ పెక్టర్ రిషి" వెబ్ సిరీస్ లో నేను సత్య అనే ఫారెస్ట్ రేంజర్ క్యారెక్టర్ లో నటిస్తున్నాను. ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ఇది. మీకు తప్పకుండా నచ్చుతుంది. మరో రెండు రోజుల్లో అమోజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కు వస్తోంది. చూడండి. అన్నారు. డైరెక్టర్ నందిని జేఎస్ మాట్లాడుతూ - తెలుగు ప్రేక్షకులు భాషలకు అతీతంగా వైవిధ్యమైన కంటెంట్ ను ఆదరిస్తారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత తెలుగు సినిమా వరల్డ్ సినిమా అయ్యింది. సాగరసంగమం నా ఫేవరేట్ తెలుగు మూవీ. "ఇన్స్ పెక్టర్ రిషి" వెబ్ సిరీస్ ను మొదట మేము తమిళం వరకే చేద్దామని అనుకున్నాం. కానీ మేకింగ్ అయ్యాక మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. నాకు చిన్నప్పటి నుంచి హారర్ మూవీస్ చూడటం, హారర్ బుక్స్ చదవడం ఇంట్రెస్ట్. అలా హారర్ సబ్జెక్ట్ రెడీ చేసుకుని ఈ సిరీస్ చేశాను. ఈ సిరీస్ కథలో ఏ కులాన్నీ, మతాన్నీ, ఎవరి విశ్వాసాలను కించపరిచేలా సన్నివేశాలు ఉండవు. నవీన్ చంద్ర, సునైన తెలుగులో చాలా పాపులర్. నవీన్ చంద్ర టైటిల్ రోల్ చేశారు. తెలుగులో మంచి రీచింగ్ ఉంటుందని ఆశిస్తున్నాం. ఈ సిరీస్ ట్రైలర్ రిలీజ్ అయ్యాక హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. గుడ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. సిరీస్ చూడండి, మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. మీ సపోర్ట్ కు థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు.



# మనం మర్చిపోయిన కుటుంబ విలువల్ని "ఫ్యామిలీ స్టార్"

గుర్తు చేస్తుంది- కేయూ మోహనన్

ఇండియన్ టాప్ సినిమాటోగ్రాఫర్స్ లో ఒకరిగా గుర్తింపు పొందారు కేయూ మోహనన్. డాన్, తలాష్, అందధూన్ వంటి బాలీవుడ్ సూపర్ హిట్స్ తో పాటు తెలుగులో మహేశ్ బాబు మహర్షి సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారాయన. కేయూ మోహనన్ తెలుగులో వర్క్ చేసిన లేటెస్ట్ మూవీ హీరో విజయ్ దేవరకొండ "ఫ్యామిలీ స్టార్". శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. "ఫ్యామిలీ స్టార్" సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు పనిచేసిన ఎక్స్‌పిరియన్స్ షేర్ చేశారు సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్. సినిమాటోగ్రఫీ గురించి నేను ఫిలిం స్కూల్ లో నేర్చుకున్నాను. కెమెరా విషయంలో నాదంతా ఫార్మల్ అభ్యాసమే. వరల్డ్ సినిమా చూడటం ద్వారా మరికొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఎన్నో ఏళ్లుగా తెలుగు సినిమాలు చూస్తున్నాను. అప్పట్లో కృష్ణ గారి సినిమాలు, పౌరాణిక చిత్రాలు చూసేవాడిని. మనవన్నీ బేసిక్ గా కమర్షియల్, లార్జర్ దేన్ లైఫ్ మూవీస్. అందుకే సినిమాటోగ్రఫీ విషయంలోనూ న్యాచురాలిటీకి కొంత ఎక్కువగానే విజువల్స్ ఉండాలని కోరుకుంటాం. సినిమాటోగ్రఫీ ఒక స్కిల్ కాబట్టి అందులోనే ఒక ఈస్తటిక్ సెన్స్ ఉంటుంది. విజువల్ సెన్స్ ఉంటుంది. అది ప్రాజెక్ట్ ను బట్టి, సినిమాను బట్టి అప్లై చేస్తూ ఉంటాం. సినిమాలకు కొత్త ఎక్విప్ మెంట్ వాడటం అనేది అవసరం ఉంటేనే చేస్తాను. ఈ కొత్త లెన్స్ వాడాను, ఈ కొత్త కెమెరా తెచ్చాం అని చెప్పుకునేందుకు నేను ఎప్పుడూ ప్రయత్నించలేదు. ఆ సినిమాకు ఎలాంటి విజువల్స్ కావాలో, అందుకు ఏ పరికరాలు అవసరం అవుతాయో అవి మాత్రమే తీసుకోమని చెబుతుంటా.

ఫ్యామిలీ స్టార్ సినిమా అనేది ఒక బ్యూటిఫుల్ మూవీ. ఒక మిడిల్ క్లాస్ మ్యాన్ కథ. అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడు అనేది గుడ్ మెసేజ్ తో ఉంటుంది. కాలనీ సెట్ లో షూటింగ్ చేశాం. కథ, క్యారెక్టర్స్ ఎంత న్యాచురల్ గా ఉన్నాయో దాన్నే రిఫ్లెక్ట్ చేసేలా విజువల్స్ తెరకెక్కించాను. డ్రోన్ షాట్స్ ఉండవు. అవసరం లేని విజువల్ షాట్స్ ఏవీ ఫ్యామిలీ స్టార్ కు తీయలేదు. లైటింగ్ కూడా సహజంగా చేశాం. కానీ సినిమా చూస్తున్నప్పుడు విజువల్స్ ఎంత అందంగా ఉండాలో అంతే బ్యూటిఫుల్ గా కనిపిస్తాయి. ఒక మిడిల్ క్లాస్ ఇల్లు తెరపై చూస్తుంటే..ఇది మన ఇంటిలా ఉంది అనిపిస్తుంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా నేపథ్యాన్ని సింపుల్ సెటప్ లో క్రియేట్ చేశాడు. విజయ్, మృణాల్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా అనేది ఒక టీమ్ వర్క్ కాబట్టి ఆర్టిస్టులు, ఇతర క్రూ అంతా ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటాం.. మనం నిర్లక్ష్యం చేస్తున్న ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి చెప్పే సినిమా ఫ్యామిలీ స్టార్. ఇండియా మొత్తం న్యూక్లియర్ ఫ్యామిలీస్ గా మారిపోయాయి. కుటుంబ సభ్యులంతా కలిసి ఉండటం అనేది జరగడం లేదు. ఇలాంటి టైమ్ లో మన ఓల్డ్ ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి డిస్కస్ చేసే



సినిమా ఇది. ఇండియన్ ఫ్యామిలీ స్టోరీ అనుకోవచ్చు. దానితో పాటు మంచి ప్రేమ కథ కూడా ఉంటుంది. దర్శకుడు పరశురామ్ స్పష్టమైన ఆలోచనలతో ఈ సినిమా రూపొందించాడు. కొత్తగా ప్రయత్నించాడు. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా చూపించాడు. నా వర్కింగ్ స్టైల్ తో పరశురామ్ హ్యాపీగా ఫీలయ్యాడు. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుంది.





## కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపిగా

# భారీ మెజారిటీతో గెలిపించి

### నరేంద్ర మోడీకి గిఫ్టుగా ఇవ్వాలి : బొక్క బాల్ రెడ్డి

**రాజేందర్ నగర్ అసెంబ్లీ వెలుతురు మార్చి 27:**
బుధవారం రోజున సాయంత్రం బిజెపి సులేమాన్ నగర్ డివిజన్ రాజేందర్ నగర్ అసెంబ్లీ మీటింగ్ ముఖ్యఅతిథులుగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీ గారికి గిఫ్టుగా ఇవ్వాలని బుధవారం రోజున డివిజన్లో కార్యకర్తల సమావేశం జరిగింది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలు లబ్ధిదారుల లిస్టు బూతుల వారిగా పోలింగ్ బూతుల వారిగా ఇవ్వడం జరిగింది వాళ్లకి ఇచ్చిన బెంఫిషర్ లిస్ట్ ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ గారి పథకాలు అలాగే గ్యాస్ గ్యాస్ సిలిండర్ గాని, ఇంటి నిర్మాణ ఖర్చు గాని, కరెంటు బిల్లు సబ్సిడీ గానీ ఎవరెవరు లబ్ధి పొందారు వారి ఇంటికి వెళ్లి ఓట్లు అడగడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విక్రమ్ చారి సందీప్ అమర్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూప్రాన్‌కు కోర్టు మంజూరుపై హర్షం

**వెలుతురు తూప్రాన్ మార్చి 27:**
తూప్రాన్ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తీరని కల నెరవేరింది. తూప్రాన్ డివిజన్ కేంద్రానికి జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. తూప్రాన్ కు కోర్టు మంజూరు కావడం పట్ల రెండో వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా ప్రజలు డిమాండ్ చేస్తున్న మున్సిఫ్ కోర్టును ప్రభుత్వం మంజూరు చేయడంతో ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయిందని పేర్కొన్నారు. వెంటనే కోర్టు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. వాస్తవంగా రెండేళ్ల క్రితమే తూప్రాన్ కు మున్సిఫ్ కోర్టు మంజూరైంది.



మెదక్ జడ్జి ఇక్కడికి వచ్చి కోర్టును ఏర్పాటు చేయడానికి భవనం గురించి రెండు మూడు చోట్ల కాళీగా ఉన్న ప్రభుత్వ భవ నాలను పరిశీలించారు. అయితే కోర్టు మాత్రం ఏర్పాటు జరగలేదు. జిల్లాల విభజన సమయంలోనే గజ్వేల్, సిద్దిపేట కోర్టుల్లో ఉన్న వివిధ రకాల కేసులన్నీ మెదక్ కోర్టుకు బదిలీ అయ్యాయి.అప్పట్లో తూప్రాన్ కు కోర్టు మంజూరైనప్పటికీ ఆర్థిక శాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో కోర్టు ఏర్పాటులో జాప్యం అవుతూ వస్తోంది. ఇపుడు ఆర్థిక శాఖ కూడా ఓకే చెప్పడంతో ఇక తూప్రాన్ లో కోర్టు కార్యకలాపాలు త్వరలోనే మొదలు కానున్నాయి.

# నగరంలో ఎటిఎంల వెక్కిరింపు

**హైదరాబాద్,మార్చి27(వెలుతురు):** ఏటీఎంల్లో డబ్బుల్లేక ఖాతాదారులు విలవిల లాడుతున్నారు. డబ్బులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితని, దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ఖాతాదారులు పేర్కొంటున్నారు. వరుస సెలవుల కారణంగా ఎటిఎంల ముందు నో క్యాష్ బోర్డు దర్శనమిస్తోందని అన్నారు. బ్యాంకుల్లో ఎక్కడ చూసినా జనాలు బారులు తీరారు. ఏటీఎంల్లో డబ్బులు లేకపోవడంతో బ్యాంకుల్లోని ఖాతాదారులు కిటకిటలాడు తున్నారు. హైదరాబాద్ నగరంలో ఎటు చూసినా ఖాళీ ఏటీఎంలే దర్శనమవుతు న్నాయి. పోటాపోటీగా పలు కంపెనీలు, బ్యాంకర్లు ఏటీఎంలను అమర్చారు. కాని ఎక్కడ చూసినా డబ్బులు మాత్రం ఉండవు. పెద్ద నోట్ల రద్దు మూలంగా తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంతకుముందు తాము ఇబ్బందులు పడేవాల్లం కాదని ఖాతాదారులు గోడు వెల్లబోసుకున్నారు.

# అడవిపందుల దాడితో పంటలకు నష్టం

**ఆదిలాబాద్,మార్చి27(వెలుతురు):**
ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతు న్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి

**కొత్తగూడెం,మార్చి27(వెలుతురు):** జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశు సంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.





## ప్రజలకు న్యాయ సేవలు

# మరింత చేరువకావాలి

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై చంద్రచూడ్

**రంగారెడ్డి జిల్లా, మార్చి 27 (వెలుతురు):**
ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కావాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై చంద్రచూడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ ( రాజేంద్రనగర్)లో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్ర చూడ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి భూమి పూజ చేసారు. అనంతరం 32 ఈ సేవా కేంద్రాలను వర్చువల్ కార్యక్రమము ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జస్టిస్ చంద్ర చూడు మాట్లాడుతూ ...ఉద్యాన విశ్వవిద్యాలయాల నుంచి 100 ఎకరాల భూమిని తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం అభినందించదగ్గ విషయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను ప్రత్యేకంగా అభినందించారు.

న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇది ఆధునిక సాంకేతికత, మౌలిక సదు




పాయాలను కలిగి ఉండేలా నిర్మించుకోవడానికి కేటాయించడం, కోర్టు గదులు, న్యాయమూర్తుల గదులు, పరిపాలనా కార్యాల యాలు, లైబ్రరీలు ఇతర సహాయక సేవలతో సహా హైకోర్టుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి కొత్త కాంప్లెక్స్ రూపొందించుకోవడం, అడ్మిన్ స్టేషన్, న్యాయమూర్తులకు వస తులు కల్పించేలా నిర్మించుకోవడం అద్భుత కట్టడం మిగిలి పోతుంది అన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న న్యాయస్థానాలు, కనీస వసతులు లేని నిర్బంధంలో ఉన్నాయని, నేటితో తెలంగాణ హైకోర్టు నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా న్యాయస్థానాలు రూపుదిద్దుకోబోతున్నాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ పివి సంజయ్ కుమార్, జస్టిస్ ఎస్ విభట్టి, ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డిజిపి రవి గుప్త, జిల్లా కలెక్టర్ శశాంక తదితర అధికారులు, జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు.





## ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా,

# రీపోలింగ్‌కు అస్కారం లేకుండా సజావుగా నిర్వర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా, మార్చి 27 (వెలుతురు):**
బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధ్యక్షతన జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయాలనీ, అందుకు ముందుగా తాము తీసుకుంటున్న శిక్షణలోని ప్రతి అంశంపై పట్టు కలిగి ఉండాల న్నారు. రీపోలింగ్‌కు అస్కారం లేకుండా విధులు నిర్వహించాలని, మీరందరూ మీమీ స్థాయిలో బాధ్యతతో పని చేయాలని తెలిపారు. శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్న ప్రక్రియను ఎన్నికల వీధులలో పూర్తి స్థాయిలో వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఏ విధంగా బోధన చేస్తారో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కూడా వివరించాలని అన్నారు. శిక్షణకు హాజరై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ద్వారా హాజరు తీసుకోవాలని అన్నారు.

అవగాహనరాహిత్యం వలన పొరపాట్లు జరగడానికి అస్కారం ఉంటుందని తెలిపారు.

శిక్షణకు హాజరై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ప్రతి ఒక్కరు ఈవీఎం ఆపరేటర్ చేసేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది ఎంత అవగాహనతో పని చేస్తే ఎన్నికలు అంత బాగా నిర్వహించగలుగు తామని తెలిపారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ ఇవ్వకపోతే తప్పులు జరిగే అవకాశం ఉంటుం దన్నారు. మాకు పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను, ప్రీ పోల్, పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులు విడమర్చి చెప్పాలని, నిబంధనలను వివరించాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయ వలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, డీఈఓ సుసింధర్ రావు, జిల్లా స్థాయి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో

# పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా, మార్చి 27 (వెలుతురు):**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో

జిల్లా కలెక్టర్ శశాంక ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించు పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై దిశా, నిర్దేశం చేసారు. ఎన్నికల విధులు

నిర్వహించు సిబ్బందికి తమ ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.

ఎన్నికల విధులను నిర్వహించు ప్రతి ఒక్కరూ తమ ఓటు వేసేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ

కార్యక్రమంలో ఫారం - 12 అందించి, పోస్టల్ బ్యాలెట్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసే




విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా ఏర్పాట్లను వేగవంతంగా చేయాలన్నారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కృష్ణరెడ్డి, ఈఆర్‌ఓలు, ఏఈఆర్ ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com